
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 02, మే 2024 | 16 పేజీలు



# దోపిడీ అంతం కావాలంటే వ్యవస్థ మారాలి



16 పేజీలో

- ప్రపంచ కార్మికులు ఏకం కావాలి
- మే డే జెండాను ఆవిష్కరించిన మంత్రి

*ములుగు, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ, గ్రామ పంచాయతీ కార్మికులు మే డే సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ

# దేశానికి మోదీ చేసింది శూన్యం

2 లో..



- నా ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ హక్కుల కోసం పోరాడుతా
- నాపై కుట్రతో ఈసీ 48గంటల ప్రచారానికి నిషేధం విధించారు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదు

మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్

2 లో..

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా ఇదేవిధంగా కొనసాగాలంటే మానుకోట పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. బుధవారం కేసిఆర్ రోడ్‌షో నేపథ్యంలో లోక్‌సభ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత ఆధ్వర్యంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ రైతుబంధు పూర్తిగా అమలు చేయలేదని, మహిళలకు ఇస్తామన్నా రూ.2500ఇవ్వలేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టారు గాని ఆటో రిక్షా కార్మికుల ప్రయోజనాలను మరిచారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 48గంటలు నా ప్రచారాన్ని అడ్డుకొని ఎన్నికల అధికారులతో నిషేదం విదించారని దినిని బదులుగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 98గంటలు అహర్నిశలు కష్టపడి పనిచేస్తా రన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పి బిఆర్ఎస్‌ను ఆధరించాలన్నారు. బిజెపి ప్రధాని మోడి అధి కారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి జనదన్ ఖాతాలో 15లక్షలు వేస్తామని చెప్పి ఇంత వరకు వేయకుండా ప్రజలను మోసం చేశార న్నారు. రాష్ట్రంలోని గోదావరి నదిని నరేంద్రమోడి మాయం చేస్తానని అంటున్నారని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కనీసం నోరు కూడా మెదపడం లేదన్నారు. మహబూబాబాద్, మరిపెడ నర్సంపేట తదితర ప్రాంతాల్లో నీటి సమస్య ఎక్కువైందన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ చేశామని, తండాలను గ్రామ పంచా యతీలుగా చేశామని ఇంత వరకు ఏ ప్రభుత్వం చేయ లేని అనేక అభివృద్ధి పను లను



# ఒక వైపు ఎండ వాత! మరోవైపు ప్రచార మోత

**జనాలకు రోత, సెల్‌లకు ఆటంకం**



8 లో..

*పరకాల- ప్రభాతవార్త:*

ఒకవైపు భగభగమండే సూర్యకిరణాలు పెరుగుతున్న వాతలతో జనం తల్లడిల్లుతున్నారు. వడగాలి ఊపిరి సలపనివ్వడం లేదు. దీనికి తోడు ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల దాకా ఎన్నికల ప్రచార రథాల మోత. ఎండ వేడి భరించలేక మధ్యాహ్నం వేళ కొద్ది సేపు కుసుకు తీయాలనుకున్న ప్రజల పాలిట శాపంగా మారుతున్నది. ఒకదాని తర్వాత ఒకటి చొప్పున ప్రధాన పార్టీల ప్రచార రథాలు చేసే గోలకు జనం అలమటించి పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అంతేగకుండా ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు గానీ, లేదా అత్యవసరమైన విషయాన్ని ఇతరులకు చేరవేయాలని సెల్‌లు ఉపయోగించే క్రమంలో ప్రచార రథాల గోల తీవ్ర ఆటంకంగా మారుతున్నది. వడగాలులతో వేడి వాతావరణం పర్యవసానంగా ప్రజలు సతమతమవతున్నారు. గడుప దాటే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి సమయంలో ఎన్నికల ప్రచార రథాల గోల

# ఎన్నికల్లో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- శిక్షణ పొందు అధికారులకు శిక్షణ, ఛాలెంజ్, టెండర్ ఓట్లపై దృష్టి సాధించాలి: మున్సిపల్ కమిషనర్
- పిఓ ఏపిఓల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన డిఈఓ, కమిషనర్

16 పేజీలో



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావిణ్య

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధి కారి, వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం ఎల్.బి. కళాశాలలో ప్రిసైడింగ్ (పి.ఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్(ఏ.పి.ఓ)లకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఏఆర్ఓ బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి డిఈఓ సంద ర్శించి కొనసాగు తున్న శిక్షణ అధికారులకు

# పోలింగ్‌కు అధికారులు సిద్ధంగా ఉండాలి



జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్

16 పేజీలో

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న పోలింగ్‌కు అధికారులు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జిల్లా జిల్లాల ఎన్నికల అధికారులకు ఎన్నికల విధులపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ దాఖలు చేసిన వారిలో అభ్యర్థుల ఫైనలైజేషన్, గుర్తుల కేటాయింపు, ఈవియం, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్

# దేశానికి మోడి చేసింది శూన్యం

మొదటి పేజి తరువాయి

చేశామని ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయలేని అనేక అభివృద్ధి పనులను ప్రవేశపెట్టామన్నారు. రైతులకు రైతుబంధు 15వేలు ఇస్తామన్నారని, రైతు కూలీలకు నెలకు 1500 ఇస్తామని ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్, మంచినీరు కష్టాలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. రైతులకు రూ.500బోనస్ అమలు చేస్తామని రైతులను మోసం చేశారన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉండేది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా ఉందో ప్రజలు ఆలోచించుకొని బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణ హక్కులు, నీళ్లు, నిధులకై పోరాడి సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మె ల్యేలు శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రెడ్యానాయక్, మున్సిపల్



చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, గుడిపూడి నవీన్ రావు, కుడితి మహేందర్‌రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, చెవుల ముత్తయ్య, వల్లూరి చెన్నారెడ్డి, వార్డు కౌన్సిలర్లు, జెడ్పిటిసిలు, ఎంపి టిసిలు, మాజీ సర్పంచ్‌లు, మండలంలోని ఆయా గ్రామాల పార్టీ అధ్య క్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీతో నిరుపేదలను సైతం దోపిడి చేసిన బిజెపికి బుద్ధి చెప్పండి

**జీఎస్టీ తీసుకువచ్చి 54 లక్షల కోట్లు దోపిడి**

**భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది**

**రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయం**

**బిఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు పక్కకు పెట్టారు**

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలి**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క**

*ములుగు, మే 1, (ప్రభాతవార్త) :*

జీఎస్టీ పేరుతో నిరుపేదలను సైతం వదల కుండా దోపిడికి పాల్పడ్డ బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఎంపీ ఎన్నికల్లో భాగంగా ములుగు మండలంలోని ఇంచర్ల, జంగాలపల్లి, జగ్గన్నపేట, మల్లంపల్లి, మహ్మద్ గౌస్ పల్లె గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఉపాధి హామీ పథకం తీసుకు వచ్చి పేదలకు పని కల్పించిందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 400 లు కూలీ ఇస్తామని, అధికారంలోకి రాలేమని తెలిసిన బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతూ జైల్లో పెడుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని, కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. జీఎస్టీ తీసుకువచ్చి రూ. 54 లక్షల కోట్లు పేదల నుండి



వసూలు చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఇచ్చారో మోడీ ప్రభుత్వం ప్రజలకు తెలుపాలని ఆమె అన్నారు. పదేళ్లలో మోది ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదని, జన్ ధన్ ఖాతాలో 15 లక్షల రూపాయలు వేశారా ఒక్క సారి ప్రజలు ఆలోచించాలని కోరారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సీతక్క పిలుపునిచ్చారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేశామని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసిందని ఆమె విమర్శించారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు 10 లక్షల జీవిత భీమా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రవిచందర్, ఇంచర్ల పీఏసీఎస్ మాజీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ మునినపల్లి కవిత కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దేశ ప్రధాని అయితే ప్రజల కష్టాలు తీరుతాయి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఇండియా కూటమి బలపరిచిన కడియం కావ్య గెలుపు కోసం పనిచేయాలి**

*భూపాలపల్లి రూరల్, మే 1, (ప్రభాతవార్త)*

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తో దేశ ప్రజల కష్టాలను దగ్గరి నుండి చూశారని, రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజల కష్టాలన్నీ తీరుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి రూరల్ మండలంలోని నాగారం, ఆజంనగర్,పంబాపూర్, గొల్లబుద్దారం, రాంపూర్, ఆముదాలపల్లి, కమలాపూర్ గ్రామాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ విస్తృతంగా పర్యటించారు. భూపాలపల్లి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య అధ్యక్షతన ఆయా గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొనజ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 5 గ్యారంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. ప్రధాని మోడీ పాలనలో అదానీ,అంబానీ ఆస్తులు పెరిగాయని అన్నారు. వరంగల్ లో డాక్టర్ కడియం కావ్య గెలుపుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఆగస్టు 15న రుణమాఫీని అమలు చేస్తామని ప్రతీ మీటింగ్‌లో ముఖ్యమంత్రి గారు చెప్పున్నప్పటికి, కొందరు దాన్ని తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. అటువంటి వారికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సూచించారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేసి గెలుపునకు కృషి చేయాలని కోరారు. మన వరంగల్లో గెలుపొంది రాహుల్ గాంధీకి గిఫ్ట్‌గా ఇద్దామని ఎమ్మెల్యే కోరారు.

**-పలువురికి ఎమ్మెల్యే పరామర్శ...**

రూరల్ గ్రామాల పర్యటన మధ్యలో నాగారం గ్రామానికి చెందిన రాయినవేని కమలాకర్, అందే రామకృష్ణ లు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి ఇళ్లలోకి ఎమ్మెల్యే వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు**

ఆజంనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇప్పనపెల్లి అంజయ్య, వావిలాల రమ, కల్లెపల్లి రజిత, కొయ్యల శ్యామల, పుల్యాల రాయమల్లు, కొయ్యల స్వామి, మంచినీళ్ల రాజయ్యలతో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## సైబర్ క్రైం సెక్యూరిటీ కార్యాలయం ప్రారంభించిన ఎస్పీ

**సైబర్ క్రైం నేరాల నియంత్రణకు పోలీసుల చర్యలు**

**ములుగు జిల్లా పోలీస్ సూపరిండెంట్ డా. శబరీష్**

*ములుగు, మే 1, (ప్రభాతవార్త) :*



ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ కార్యాలయం (డిస్ట్రిక్ట్ కో ఆర్డినేషన్ సెంటర్) ను ములుగు ఎస్పీ డా. శబరీష్ బుధవారం ప్రారంభించారు. సైబర్ క్రైం నేరాలు నియంత్రణ చేసి ప్రజలకు మెరుగైన సేవలం దించేందుకు ప్రతి పోలీస్ కమీష నరేట్ ప్రతి జిల్లాకు సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ ములుగు జిల్లాలో సైబర్ క్రైం నేరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వచ్చే ఫిర్యాదులను పరిశీలిస్తూ ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ములుగు జిల్లాలో ఎక్కువగా గ్రామీణ జనాభా ఉన్నందున సైబర్ క్రైం మోసాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. అనుకోని విధంగా ఎవరైనా మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేసి కంప్లైంట్ రిజిష్టర్ చేయాలని అన్నారు. అలాగే ములుగు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక సైబర్ వారియర్‌ని నియమించడం జరిగిందని, వారిని సంప్రదిస్తే వారు సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ఫోన్ లలో వచ్చే ఎటువంటి లింక్ లను క్లిక్ చేయవద్దని అపరిచిత వ్యక్తులకు బ్యాంకు సంబంధిత ఓటీపీ, పాస్ వర్డ్ వంటి సమాచారాన్ని తెలియజేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డిఎస్‌పి సైబర్ క్రైం సందీప్ రెడ్డి, డిఎస్పీ డీసీఆర్బీ రాములు, డిఎస్పీ ఎన్. రవీందర్, సి.ఐ శ్రీధర్, ఇన్స్‌పెక్టర్ యాసిన్, సిఐ రంజిత్ కుమార్, సైబర్ క్రైం సిబ్బంది జహురుద్దీన్, శ్రీకాంత్, ఉమా మహేశ్వర్ సైబర్ క్రైం వారియర్స్ పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధులకు మూడవ దశ ఎన్సిబి స్క్రీనింగ్

**డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు**

**- ప్రతి నెల బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులు పంపిణి**

*వరంగల్ కలెక్టరేట్, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త):*

మే నుండి ఫిబ్రవరి 2025 వరకు 10 నెలల పాటు అసంక్రమిత వ్యాధులకు సంబంధించి 30 సంవత్సరాల పైబడిన వారందరికి మూడవ దశ ఎన్సిబి స్క్రీనింగ్ నిర్వహించబడుతుందని డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు తెలిపారు. బుధవారం వైద్యాధికారులకు ఐఎంఎ హాల్‌లో నిర్వహించిన పునఃశ్చరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత రెండు దశలలో నిర్వహించిన పరీక్షలలో గుర్తించిన 91149 మందికి బీపీ, 46289 మందికి షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా నెల నెల మందులు అందిస్తున్నామన్నారు. కావున 30 సంవత్సరాల పైబడిన వారందరిని ఏఎన్ఎంలు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్యాధికారి ద్వారా నిర్ధారించడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రైవేటు మందులు వాడుతున్న వారందరినీ ప్రతినెలా ఫాలోఅప్ చేయాలని, మారుతున్న జీవనశైలి కారణంగా 30 సంవత్సరాల పైబడిన వారిలో 26 శాతం మందికి బీపీ, 13 శాతం మందికి షుగర్ వ్యాధి ఉంటుందని తెలిపారు. ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి. ఉమాశ్రీ, డిడబ్ల్యుఓ కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాథ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్, ఎండీ. యాకుబ్ పాషా, డాక్టర్ ప్రహసితలు ఎన్సిబి, మానసిక ఆరోగ్యం, పొగాకు నియంత్రణ, పాలియేటివ్ కేర్‌లపై, ఆధార్‌తో ఆయుష్మాన్ భారత కార్డుని లింక్ చేయడం గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. మదన్మోహన్‌రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. ఎండీ. యాకుబ్ పాషా, డబ్ల్యుహెచ్ ఓ కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాథ్, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి.ఉమాశ్రీ, డిటిసిఓ డాక్టర్ హిమబిందు, జిల్లా ఇన్‌చార్జ్ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డాక్టర్ ప్రహసీత్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



# జంగాలపల్లి లో ఈజీఎస్ కూలీలకు తప్పిన ప్రమాదం

### ట్రాక్టర్‌కు కరంటు వైర్లు తగిలి విద్యుత్ షాక్

### ట్రాక్టర్ పై నుండి దూకి గాయాలపాలైన కూలీలు

### బాధిత కూలీలను పరామర్శించిన ఎంపీడీఓ, ఏపీఓ

*ములుగు, మే 1, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ఈజీఎస్ కూలీలకు పెను ప్రమాదం తప్పింది. కూలీలు ప్రయాణిస్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ సరఫరా జరిగి షాక్‌కు గురయ్యారు. విద్యుత్ షాక్‌కు గురికావడంతో కూలీలు భయంతో ట్రాక్టర్ నుండి కిందికి దూకడంతో గాయాలపాలయ్యారు. గ్రామ శివారులోని బంజరు చెరువు లో సుమారు 500 మంది కూలీలతో ఉపాధి పనులు చేపడుతున్నారు. అందులో భాగంగానే బుధవారం కూలీలు ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు వెళ్ళి పనులు ముగించుకొని ట్రాక్టర్‌లో తిరిగి వస్తున్నారు. కూలీలు పనులు చేపట్టేందుకు తాము తీసుకుపోయిన గడ్డపారను ట్రాక్టర్ పైన నిలువుగా పెట్టగా గ్రామంలోని ఇండ్లకు వెళ్లే కరంటు వైరుకు తగిలి ట్రాక్టర్‌కు విద్యుత్ సరఫరా జరిగి కరంటు షాక్‌కు గురికావడంతో కూలీలు ఆందోళన చెంది ట్రాక్టర్ పై నుండి కిందికి దూకారు. దీనితో కూలీలు మామిడి లక్ష్మీ, మామిడి కవిత, నీలం కల్పన, జవాజీ కొమురమ్మలు గాయాలపాలయ్యారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి గాయాలపాలైన వారిని చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి వెంటనే చికిత్స జరిపారు. ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం జరుగక పోవడంతో బాధిత కుటుంబ సభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలుసుకున్న ములుగు ఎంపీడీఓ రామక్రిష్ణ, ఈజీఎస్ ఏపీఓ గుగులోతు రాజు లు ఆసుపత్రికి వెళ్లి బాధిత కూలీలను పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. సమాచారం తెలుసుకున్న కరంటు అధికారులు స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ వైర్లకు సరఫరా నిలిపి వేసి లైన్ తొలగించినట్లు లైన్ మెన్ రాజు ప్రభాతవార్తకు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# వడదెబ్బతో వ్యక్తి మృతి

*జనగామ టౌన్, మే 1 ప్రభాతవార్త :*

ఇటీవల పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా ఓ వ్యక్తి వడదెబ్బతో మృతిచెందిన సంఘటన జనగామ పట్టణం గుండ్లగడ్డ ప్రాంతంలో నెలకొంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని గుండ్లగడ్డ ప్రాంతానికి చెందిన మహ్మద్ మోహినోద్దీన్(52) రోజువారి కూలీపనిలో భాగంగా బయటకు వెళ్లి ఆ సమయంలో ఎండ తీవ్రతకు గురై బుధవారం సాయంత్రం ఇంటికి వచ్చి కుప్పకూలిపోయాడన్నారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన జనగామ జిల్లాఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపారు. మోహినోద్దీన్ మృతిపట్ల ఆయన భార్య, కుమార్తె, కుమారుడు కన్నీరుమున్నీరయ్యారు. గుండ్లగడ్డ ప్రాంతానికిచెందిన మోహినోద్దీన్ అందరికి సుపరిచితుడు కావడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. వడదెబ్బతో మృతిచెందిన మోహినోద్దీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తిచేశారు.

# మరోసారి ప్రధానిగా మోడిని గెలిపించాలి

### -21వ వార్డు కౌన్సిలర్ బిజెపి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్‌లాల్

*పరకాల, మే 1, ప్రభాతవార్త*



దేశ ప్రధానిగా ముచ్చటగా మూడవ సారి గెలిపించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పి.జయంత్‌లాల్ కోరారు. బుధవారం పరకాల పట్టణంలోని 21వ వార్డులో బిజెపి నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించి బిజెపికి ఓటు వేసి ఎంపిగా ఆరూరి రమేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జయంత్‌లాల్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిఆర్ఎస్ పనైపోయిందన్నారు. ప్రధాని మోది పాలనలో అయోధ్య నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంచారన్నారు. మోదీ సర్కారు 140 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇచ్చిందని, ప్రపంచ దేశాలు మోది వైపే చూస్తున్నాయని వివరించారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను మోది పరిష్కరిస్తూ... జాతి గౌరవాన్ని పెంచుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని రైతు బంధు రైతుభీమా ఇన్సూరెన్స్ స్కీములెన్నో ప్రవేశపెట్టారని తెలిపారు. రైతులతో పాటు రైతు కూలీలకు కూడా ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రధాని మోది పేదల కోసం ప్రతి ఒక్కరికి బ్యాంకు అకౌంటు ఉండాలనే ఉద్దేశంతో జనధన్ ఖాతాలు తెరిపించారని చెప్పారు. ఈ కారణంగా ప్రతి చిన్న వ్యాపారి వద్ద బ్యాంకు అకౌంట్ల ద్వారా ఫోన్‌పే ద్వారా వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు వెలిశెట్టి శారద పోలింగ్ బూత్ అధ్యక్షులు మరాఠి నర్సింగరావు, శికరి జితేందర్, సూదనమల్ల సాయికుమార్, వాసు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపులో భాగస్వాములవుతాం

### -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య

*పరకాల, మే 1, ప్రభాతవార్త*



వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపులో భాగస్వాములమవుతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య అన్నారు.బుధవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందన్నారు.వర్గీకరణ పేరుతో మాదిగలను మోసం చేస్తున్న బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్, జిల్లా కన్వీనర్ క్లైమెంట్, కుమార్, ఆనందం, శ్యామ్, రవి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

*పరకాల, మే 1, ప్రభాతవార్త*



కార్మిక శాఖ నేతృత్వంలో సిఎస్సి హెల్త్ కేర్,వెల్నెస్ సర్వీసెస్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు.బుధవారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అసంఘటిత కార్మికులకి 52 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు రక్త మూత్ర నమూనాలు సేకరించారు.ఈ సందర్భంగా సిఎస్సి హెల్త్ కేర్ ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ గడ్డం దయాకర్, రూరల్ జిల్లా కో ఆర్డినేటర్ వద్దే హరీష్, క్యాంప్ కో ఆర్డినేటర్స్ ప్రవీణ్ నాగరాజు మాట్లాడుతూ కార్మిక సంక్షేమ శాఖ జారీ చేసిన లేబర్ కార్డు ఉన్నవారు పరీక్షలు చేయించుకునేందుకు అర్హులని తెలిపారు.కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్య పరీక్షలకు వచ్చేటప్పుడు లేబర్ కార్డుతో పాటు ఆధార్ కార్డు వెంట తీసుకొని రావాలన్నారు.భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు కూలీ పని,తాపీ మేస్త్రీ, ప్లంబర్, టైల్స్, పాల్ సీలింగ్, ఎలక్ట్రీషన్, కార్పెంటర్, పేయింటర్స్, బ్రిక్స్ వర్కర్స్, గ్లాస్ వర్కర్స్ తదితర కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.కార్మికులందరికీ బిపి, షుగర్, కంటి, వినికిడి, గుండె, ఊపిరితిత్తులు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.క్యాంపులో సేకరించిన రక్త మూత్ర నమూనాలను లాబొరేటరీలో పరీక్షించి,కార్మికులకు సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ వారం రోజుల్లో ఇంటి వద్దకే తీసుకువచ్చి ఆరోగ్య స్థితిని బట్టి తగు సూచనలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు అడగాని జనార్ధన్, సూర రఘు, కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితుడికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష

### -మైనర్ బాలికను శారీరకంగా వేధించిన కేసులో జిల్లా కోర్టు సంచలన తీర్పు

*మల్హర్‌రావు, మే 1, ప్రభాతవార్త*



మండలంలోని వల్లెకుంట గ్రామపంచాయితీ పరిధిలో గల శాలపల్లి కి చెందిన వేల్పుల శ్రీకాంత్ అనే వ్యక్తి 2018 సంవత్సరంలో ఒక మైనర్ బాలికను శారీరకంగా వేధింపులకు గురి చేశాడని బాధితురాలు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు స్వీకరించిన కొయ్యూరు పోలీసులు క్రైమ్ నెంబర్ 8/2018 నెంబర్ తో కేసు నమోదు చేసి కోర్టులో నిందితుడిని హాజరు పరిచారు. విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా న్యాయస్థానం బుధవారం నిందితుడిని దోషిగా తేల్చి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా న్యాయమూర్తి నారాయణ బాబు తీర్పు వెల్లడించారు. దీంతో కేసులో ట్రయల్ సక్రమంగా నడిపించి శిక్ష పడే విధంగా చేసినటువంటి ఇన్వెస్టిగేషన్ అధికారి బి. స్వామి మరియు ఇందులో భాగస్వాములైన స్పెషియల్ పిపి విష్ణువర్ధన్ రావు, కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, కోర్టు పిసి రమేష్, ఉమెన్ పిసి వరలక్ష్మి లను భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే మరియు కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## ఈజీఎస్ పనుల్లో అక్రమాలు...!

### -ఎంపిడివో జయశ్రీకి కూలీల ఫిర్యాదు..

*చిట్యాల, మే 1, ప్రభాతవార్త*

మండలంలోని నవాబుపేట గ్రామంలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీ పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కూలీలు బుధవారం ఎంపీడీవో జయశ్రీకి ఫిర్యాదు చేశారు. నిత్యం కూలీ పనులు చేస్తున్నప్పటికీ తమకు సక్రమంగా కూలీ డబ్బులు అందడం లేదని, పనులకు రాని వ్యక్తులకు ప్రతినెల కూలీ డబ్బులు చెల్లిస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి తమకు అన్యాయం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు చేరిపెల్లి రాము, దేవేందర్, పప్పు శ్రీనివాస్ సంపంగి శ్రీనివాస్, ఎండి రఫీ,గిన్నారపు సాంబయ్య ఈసంపల్లి రాము, మిరియాల రమణ కుమార్, పర్లపల్లి రాజ్‌కుమార్ కోరారు.

# బిఎంఎస్, బిజెపిలకు బుద్ధి చెప్పాలి

**-తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం**

**జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**

మహాముత్తారం, మే 1, (ప్రభాతవార్త)

భారతీయ మజ్దూర్ సంగ్, భారత జనతా పార్టీలకు తగిన బుద్ది చెప్పాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. బుధవారం మహాముత్తారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ముందుగా మినీ గూడ్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు లింగమల్ల నడవలి రావు జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలో అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలం నుండి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక హక్కులను బిజెపి పార్టీ కాలరాస్తుందని న్నారు.



అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. కనీసం సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తుందన్నారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదని, కనీసం కార్మికుల శ్రమను గుర్తించాలన్నారు. భారతీయ మజ్దూర్ సంగ్ మే డే స్పూర్తిని కార్మికులకు దూరం చేసేందుకు, కమ్యూనిస్టుల నాయకత్వాన నడిచే ట్రేడ్ యూనియన్ల నుండి కార్మికులను విడదీసేందుకు కుట్ర చేస్తుందని, అందుకే మేడే రోజున మనువాదా బావజలనికి సంబందించిన భగవాన్ విష్వకర్మ జయంతిని జరుపుతొంది అని ఈ కుట్రని కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి దాని అనుబంధ కార్మిక సంఘం అయిన బిఎంఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారావు మల్లయ్య మరియు సిఐటియు అనుబంధ సంఘం మహాముత్తారం హమాలి సంఘం అధ్యక్షులు మేడం ప్రసాద్ యామన్‌పల్లి హమాలి సంఘం అధ్యక్షులు పోచయ్య, మినీ గూడ్స్ అసోసియేషన్ మండల కార్యదర్శి జరుపుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## రెడ్డిపల్లిలో గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

మహాముత్తారం, మే 1, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు గుడుంబా తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లుగా అందిన సమాచారం మేరకు మహాముత్తారం పోలీస్ స్టేషన్ సిబ్బంది దాడి చేసినట్లు ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు. రెడ్డిపల్లి పరిసర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలోని సుమారు. 9 ప్రాంతాల్లో తయారు కేంద్రాలు గుర్తించి సుమారు 6,600 లీటర్ల చక్కర ద్రావకాన్ని ధ్వంసం చేసి సుమారు 220 లీటర్ల గుడుంబాను స్వాధీనపరుచుకున్నారు. అదేవిధంగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మరికొంతమంది గుడుంబా తయారీదారులను గుర్తించవలసి ఉందని, వారిని గుర్తించిన తర్వాత వారి పైన కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి చేయూత

కాటారం, మే 1, (ప్రభాతవార్త)



ఇటీవల చనిపోయిన కాటారం మండల కేంద్రానికి చెందిన ఎర్రగుంటపల్లె (గారెపల్లి) గ్రామానికి చెందిన గోనె రాజన్న కుటుంబానికి కాటారంకు చెందిన స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులైన బియ్యం, వంటనూనే, పప్పు దినుసులు, ఇంట్లోకి కావాల్సిన కనీస పరికారాలైన ఫ్యాన్, కుర్చీలు అందజేశారు. భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తూ అనారోగ్య కారణంగా కొన్ని రోజుల క్రితం చనిపోయిన గోనె రాజన్నకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వాళ్ళ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని తమ వంతు సహాయం చేశామని, అలాగే మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కొట్టే సతీష్ తెలియజేశారు. ఈ సేవ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మరియు ఎర్రగుంటపల్లి వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచార రథాన్ని ప్రారంభించిన దుద్దిల్ల శ్రీను బాబు

**-గ్యారంటీ పథకాల వాల్ పోస్టర్ లను విడుదల**

మల్హర్‌రావు, మే 1, (ప్రభాతవార్త)

మండలంలోని కొయ్యూర్ గ్రామములో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాన్ని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఐదు (న్యాయ్) గ్యారంటీ పథకాల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చింతలపల్లి మలహలరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు అయితే కోమల రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, యూత్ నాయకులు గడ్డం క్రాంతి, జిల్లా ఎస్సి సెల్ నాయకులు సభావత్ సవేందర్, మాజీ ఉపసర్పంచ్ మమత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిఎంఎస్, బిజెపిలకు బుద్ధి చెప్పాలి

**-తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం**

**జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**

కాటారం, మే 1, (ప్రభాతవార్త)



కాటారం మండల కేంద్రంలోని స్థానిక హమాలీ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా మల్లయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ...దేశంలో అధికారంలో కచ్చితంగా 10 సంవత్సరాల కాలం నుండి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక హక్కులను బిజెపి పార్టీ కాలరాస్తుందని అన్నారు. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లెబర్ కోడులుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. కనీసం సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తుందన్నారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదని, కార్మికుల శ్రమను గుర్తించడం గాని, కార్మికులను గౌరవించడం లేదని అన్నారు. ఎంతోమంది కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మారిస్తేనే ఈ దేశం ముందుకు పోతుందని గుర్తించాలన్నారు. కార్మిక సంఘం అయిన బిఎంఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షులు మంత్రి రాజయ్య, లింగయ్య, గ్రామపంచాయితీ కార్మిక సంఘం అధ్యక్షులు దోమల శ్రీనివాస్, ఆత్మకూరు రవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆకుకూర శ్రీకాంత్ లతోపాటు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

## మేడే వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

భూపాలపల్లి, మే01, (ప్రభాతవార్త)



ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాల్లో భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమ ణారెడ్డి పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన గండ్ర వెంకటరమణారెడ్డి పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర రమేష్, కనకయ్య, సదానందం, దేవరకొండ మదు, బాషనపల్లి కుమారస్వామి, చల్ల జక్కిరెడ్డి, మాడ హరీష్‌రెడ్డి, కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతం చేయాలి

**-జెడ్పి సీఈవో విజయలక్ష్మి**

చిట్యాల, మే 1, (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతం చేయాలని జెడ్పిసీఈవో విజయలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని చింతకుంట రామయ్యపల్లి, కైలాపూర్, తిరుమలాపూర్, ముచ్చినిపర్తి, కొత్తపేట, లక్ష్మీపురం తండా గ్రామాలలోని పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. పనుల పురోగతిని బట్టి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో జయశ్రీ, ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతయ్య, పంచాయితీ కార్యదర్శి సునంద రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

కాటారం, మే 1, (ప్రభాతవార్త)



కాటారం మండల కేంద్రంలో మేడే ను పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పసుల మొగిలి జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల భవననిర్మాణ అధ్యక్షులు పసుల మొగిలి గౌరవ అధ్యక్షులు పెద్దరామన్న జిల్లా అధ్యక్షులు చిన్న రామన్న, జిల్లా కార్యదర్శి చిలుముల రాజయ్య, గోనె రవి, సెగ్గం మల్లయ్య, పోశయ్య, గజ్జల రాజయ్య, గోనె వెంకటస్వామి, నారమళ్ల రాజయ్య, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ చీమల సందీప్, నాయిని శ్రీనివాస్, చీమల రాజు, కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో ఘనంగా మేడే ఉత్సవాలు



ప్రభాతవార్త-బాలసముద్రం:

వరంగల్ వన్ డిపో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో రీజియన్ ట్రెజరర్ ఎన్.శ్రీనివాసులు జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యత ప్రస్తుతం ఆర్టీసీలో జరుగుతున్న పరిణామాలుపై మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు జీవై గిరి, బియు చారి, ట్రెజరర్ డి.సంపత్, జీఎస్ నందం, ఎండి కేఆర్ పాషా, బిఏ నాథ్, ఎండి సాజిద్, జి రాజన్ బాబు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

**హనుమకొండ డిపోలో....**

హనుమకొండ డిపో వద్ద మేడే జెండా సీనియర్ నాయకులు సీహెచ్ యాకుబ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి టి.ఎల్లయ్య హాజరై కార్మికుల త్యాగాలను స్మరించుకొని వారి త్యాగల స్ఫూర్తిగా మేడే జరుగుతుందని అలాగే ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి మహేందర్, అధ్యక్షులు కృష్ణమూర్తి, పాపారావు, కమలాకర్ శ్రీనివాస్, జగన్మోహన్, సాయికుమార్, ఇమ్మానియేల్, సీనియర్ నాయకులు వీరన్న, బిఎన్‌చారి వెంకటేశ్వర్లు, మధు, అనేక మంది గ్యారేజీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**వరంగల్ టూ డిపోలో....**

వరంగల్ టూ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు గనంగా జరిగాయి. కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై ఐక్యంగా ఉద్యమించాలని కార్మిక హక్కులను కాపాడుకోవాలని కార్మిక సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి శ్రీనివాస్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వికె.స్వామి, ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు రమణ, కోశాధికారి ప్రభాకర్, వీరన్న, శ్రీనివాస్, రవీందర్, పాషా, మురళి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## మే 4న నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు కావాలని టిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు

ప్రభాతవార్త-బాలసముద్రం:

2013 పిఆర్‌సి బాండ్ డబ్బులను కేవలం డ్రైవర్‌లకు మాత్రమే ఇచ్చి, మిగితా వారికి చెల్లించకుండా వారి పట్ల వివక్ష చూపుతున్న ఆర్టీసీ యాజమాన్యం చర్యలకు నిరసనగా, మరియు పలు దఫాలుగా ఇట్టి బాండ్ డబ్బులు చెల్లింపుల గురించి వినతిపత్రంలను, లెబర్‌లను ప్రభుత్వ, యాజమాన్యానికి ఇచ్చినప్పటికి నేటి వరకు స్పందించకపోవడం వలన 04.05.2024 శనివారం రోజున బ్లాకు బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు కావాలని మేడే రోజున జరిగిన సమావేశంలో టిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. కావున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలలో టిఎస్ఆర్‌టిసి ఉద్యోగులందరూ ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని టిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న కోరారు.

## లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాడాలి

**-అదే నేటి మేడే స్ఫూర్తి**

**-సుదమల్ల భాస్కర్ ఎంఎల్‌పిఐ(రెడ్ ఫ్లాగ్) జిల్లా కార్యదర్శి పిలుపు**

ప్రభాతవార్త-బాలసముద్రం:



కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించిన చట్టాలను సాధించటం ద్వారానే నేటి మేడేకి స్ఫూర్తిదాయకమని టియుసిఐ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. 138 సంవత్సరాల క్రితం రోజులు రాబోతున్నాయని హన్మకొండ జిల్లా కేంద్రంలో గుండ్ల సింగారంలోని యంయల్‌పిఐ(రెడ్ ఫ్లాగ్) పార్టీ జిల్లా కార్యాలయం వద్ద మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పొన్నాల నగేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా యంయల్‌పిఐ(రెడ్‌ఫ్లాగ్) జిల్లా కార్యదర్శి సుధమల్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించిన 42 చట్టాలని, 4 లేబర్ కోడ్‌లుగా మార్చరని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. లేబర్ కోడ్‌లను రద్దు కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికుల చట్టాలు మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కంపెనీల కోసం బిజెపి పాలన సాగుతుందని విమర్శించారు. ప్రజల కోసం పాలించేలాగా ఈ ప్రభుత్వాలు లేవని వాపోయారు. ప్రజాస్వామ్యం కోసం, పని గంటల కోసం, చట్టాల అమలు కోసం కార్మికులు నిరంతరం పోరాడవలసిందేనని, తద్వారానే సమస్త కార్మికుల సమస్యలు పరిష్కారం చేసుకోగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు ఇంజపెల్లి కిషన్, చెల్లూరు మొగిళి, కడారి రవీందర్, నాగార్జున, మాడ జితేందర్, కేసోజు సత్యం, రవి, సదానందం, బాబు, సుధాకర్, మోహన్, నరసింహచారి, శ్రీకాంత్, చారి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సయింపు కిరణ్‌ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

పరకాల, మే 1, ప్రభాతవార్త

గీసుగొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన సయింపు కిరణ్ సివిల్స్‌లో 568వ ర్యాంక్ సాధించి ఐపీఎస్‌కి ఎంపికైన సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కలిసి అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మారెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం

పర్వతగిరి, మే 1, ప్రభాతవార్త



పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండలం మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రైవేట్‌కరణ పేరుతో ప్రభుత్వ రంగ పరిశ్రమలైన రైల్వే బ్యాంకు ఎల్‌ఐసి బిఎస్ఎన్ఎల్ బొగ్గు గన్నులను ప్రైవేట్ కరిస్తుంది. దేశ సంపదను వ్యవసాయ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి మూడు రైతు వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టాలను రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్న రైతన్న ఉద్యమాన్ని నిరంకుశంగా అణిచివేసిన రైతులు పోరాడి విజయం సాధించకున్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా విభజించి యజమానులకు అనుకూలంగా పార్లమెంట్‌లో చట్టం తెచ్చిన మోడీ ప్రభుత్వాన్ని మేడే స్ఫూర్తితో కార్మికుల కర్షకులు రైతులు శ్రమజీవులు పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ సంఘం గ్రామ అధ్యక్షుడు వల్లందాస్ రామచందర్, ఉపాధ్యక్షులు చెన్నూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శిలు రాసూరి రాజు, వల్లందాస్ రవి(మిల్లు) దాడి సదానందం, దాడి కుమారస్వామి, ఎన్ రవి, అమ్మడాగాని వీరస్వామి, సుధాకర్, ఎన్ ఎల్లయ్య, కుమారస్వామి, వి సాయిలు, వి,రవీందర్ పాల్గొన్నారు.

**పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో :** మేడే స్ఫూర్తితో ప్రజలందరు ఐక్యంగా ఉద్యమించాలని పెయింటర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు పుల్ల శివారెడ్డి గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు నగర కంటి రామచందర్ హమాలీ అధ్యక్షులు చినమల నర్సయ్య సెంట్రింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు రావుల రాజు పిలుపునిచ్చారు.

## వడదెబ్బకు గురైన రైతు

**-ఎంజీఎంకు తరలింపు**

ఎల్కతుర్తి ప్రభాతవార్త:

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన గొర్రె కుమారస్వామి బుధవారం తీవ్ర ఎండ ఉండడంతో రైతు అస్వస్థతకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలకు వెళితే రైతు కుమారస్వామి ఎండలో మొక్కజొన్నలు పట్టుచున్న క్రమంలో తీవ్ర ఎండ దెబ్బ తగలడంతో స్పృహ కోల్పోగ గమనించిన కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేయ్యగా సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్ పైలెట్ రాజు ప్రథమ చికిత్స చేయ్యగా గ్లూకోస్ లెవల్ తగ్గడంతో డీ25శాతం ద్రావణాన్ని ఎక్కిస్తూ శరీర ఉష్ణోగ్రత 104 ఉండడంతో కోల్డ్ స్పాంజీ చేస్తూ వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించి వైద్య పరీక్షలు అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.. వైద్యుల సూచన మేరకు ఎండ తీవ్రత ఉన్నప్పటికీ రైతులు కూలీలు ఇతర ప్రయాణికులు ఎండ తీవ్రతను గమనిస్తూ పని చేసుకోవాలని అన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, మే 1, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలంలోని ఆయా గ్రామాలలో టిఆర్ఎస్ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ 5 నెలల్లోనే ప్రజలకు దగ్గరవడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నదన్నారు. పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కండ్లకు కట్టినట్లు కనిపిస్తున్నదన్నారు. కోట్లాది రూపాయల నిధులతో పరకాలను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ 5 నెలల్లో ఎన్ని హామీలు అమలు చేసిందో ప్రజలకు చెప్పలన్నారు. 24గంటల ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకోవల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలు పేదల అభివృద్ధికి తోడ్పాటు: వైస్ ఎంపీపీ ఏజ్రా

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదల అభివృద్ధికి తోడ్పాటు అని వైస్ ఎంపీపీ ఎజ్రా అన్నారు. బుధవారం కొత్తకొండ హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల్లో మూడు గ్యారెంటీలు అమలు చేసి ప్రజాదరణ పొందడంతో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చేరానని అన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి అయిన వెలిశాల రాజేందర్‌రావును గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు తకిల్ పాషా, కన్నబోయిన కుమారస్వామి, కడారి మైసమ్మ, మాడుగుల సంపత్, బొక్కల జేమ్స్ రెడ్డి, కొర్ర గోపాల్, తాళ్లపల్లి తిరుపతి, మాడుగుల స్వామి, గడ్డం సుధాకర్ రెడ్డి, ఇల్లందుల కిషోర్, దొడ్డి తిరుపతి, దొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మే డే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేయాలి

మతతత్వ బిజెపిని ఓడించి తీరాలి

సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు అంజద్ పాషా

సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు




**ములుగు, మే 1, ప్రభాతవార్త :** మే డే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేపట్టాలని, కేంద్రంలో ఉన్న మతతత్వ బిజెపి పార్టీని ఓడించాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు అంజద్ పాషా, మండల కార్యదర్శి ముత్యాల రాజు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంతో పాటు కాశిందేవి పేట, జంగాలపల్లి, మల్లంపల్లి, అబ్బాపూర్, పోట్లాపూర్, పత్తిపల్లి, కన్నాయిగూడెం, రాయిని గూడెం, జగ్గన్నగూడెం గ్రామాలలో సిపిఐ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాలు వచ్చిందంటే చికాగో నగరంలో 1886 వ సంవత్సరంలో అసంఘటిత కార్మికులంతా ఐక్య పోరాటాలు చేయడమేనని, పోరాటంలో అసువులు బాసిన కార్మికులు రక్తం నుండి వచ్చిన జెండాయే ఎర్ర జెండా అని ఆయన తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంఘటితరంగ కార్మికులకు పని గంటలు పెంచుతూ పోయిందని అన్నారు. ఉద్యోగుల శ్రమ దోపిడికి పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం పతనం అయ్యేంత వరకు ప్రతి ఒక్కరు పోరాడాలని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా అమలు చేయడం జరిగిందని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇంజన్ కొమురయ్య, బోడ రమేష్, బలుగూరి చందర్, మామిడి నటరాజ్, భూక్య పరంసింగ్, సాంబు నాయక్, మరి స్వామి, ముత్తయ్య, మంకిడి కృష్ణ, ఆగమన సాంబయ్య, తౌటి నారాయణ, పట్టం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపేటలో ఘనంగా మే డే ఉత్సవాలు

అన్ని రంగాల్లో శ్రమ శక్తి ఎంతో కీలకం

కార్మిక భృతి రూ. 2 వేలు ప్రభుత్వం చెల్లించాలి

కార్మిక యూనియన్ ఉపాధ్యక్షుడు నార్లపురం రంగయ్య

**వెంకటాపూర్, మే 1, ప్రభాతవార్త :**

ములుగు నియోజకవర్గంలోని గుర్రంపేట గ్రామంలో మే డే ఉత్సవాలను కార్మికులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని కులాలకు చెందిన కార్మికులు తాపీ మేస్త్రీలు, కుమ్మరి, కమ్మరి, చాకలి, గౌడ, మాదిగ, లంబాడీ, వడ్డెర, మేదరి, ముస్లిం తదితర కులాలు ఐకమత్యంతో కలిసి కార్మికుల శక్తివంతమైన మే డే గా చాలా ఉత్సాహంతో పండుగ వాతావరణం కల్పించే విధంగా సెలబ్రేషన్ చేసుకుంటూ మే డే శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక యూనియన్ ఉపాధ్యక్షుడు నార్లపురం రంగయ్య మాట్లాడుతూ 1886 వ సంవత్సరంలో మే 1 వ తేదీన షికాగోలు కార్మికులందరికి ఎనిమిది గంటల పనిదినాలు చేయాలని భారీగా ర్యాలీ తీసి మే డే వేడుకలు చేశారని తెలిపారు.చీ

మన భారతదేశంలో మొట్ట మొదటిసారిగా 1923 నుంచి అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, ప్రతి సంవత్సరం మే 1న జరుపుకునే స్మారక దినోత్సవం, ప్రజా సెలవు దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుందంటే కార్మికుల పాత్ర అన్ని రంగాల్లో



కీలకమైందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మే 1 న ఉద్యోగం లేక కూలీ పని చేసుకునే కార్మికులందరికీ 2 వేల రూపాయల చొప్పున కార్మిక భృతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సావడి స్వామి, దూడపాక సదయ్య, దూడపాక నరేష్, తాండ్ర సురేష్, మరాటి సాంబయ్య, రత్నం నరేశ్, దూడపాక ఓదెలు, రత్నం సారయ్య, సామర్ల రాజయ్య, మరాఠీ ఎల్లయ్య, కొయ్యల శ్రీను, కమ్మరి మొగిలి, కమ్మరి పెద్ద మొగిలి, దూడపాక శ్రీను, దూడపాక రాకేష్, రాజా సింగ్, దూడపాక దేవేందర్, మధు, దూడపాక రాజయ్య, ప్రేమ పాల్గొన్నారు.

## మల్కపల్లిలో మంచి నీటి బోర్ మరమత్తు

వార్త ఎఫెక్ట్

**ప్రభాతవార్త కన్నాయిగూడేం:**



మంగళవారం ప్రచురితం అయినా తీవ్ర నీటి ఎద్దడిలో గిరిజన గ్రామలు అనే కథనానికి స్పందించినా ధికారులు మంగళవారం మల్కపల్లి,చిట్యాల గిరిజన గ్రామంలోని చేతి పంపులను మరమత్తు చేయించారు. అర్‌డబ్ల్యూయస్ డిఇ సతిష్, మిషన్ భగిరధ ఏఇ నరసింహచారి, మండలంలోని నీటి కొరత గల గ్రామలను గుర్తించి చర్యలు చేపట్టుతున్నారు.



## మండలంలో 10 ఫలితాలలో బాలికలదే హవా...

**గణపురం, మే 1, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మండల వ్యాప్తంగా బాలికలే మంచి ఫలితాలు సాధించారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో గోవర్ధన పావని 9.5 జిపిఎ, ఫ్రోబెల్ పాఠశాలలో విద్యార్థిని దుగ్యాల వైష్ణవి 10 జిపిఎ, నేతాజీ పాఠశాలలో బాపని కీర్తి ప్రియా 10 జిపిఎ, ఎంజీఎం పాఠశాలలో సాయి కీర్తన 10 జిపిఎ సాధించారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో బాలకలు మంచి ఫలితాలు సాధించడంతో మండల అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ

ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమం

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం సూరయ్య

**ములుగు, మే 1, ప్రభాతవార్త :** ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం సూరయ్య అన్నారు. ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలో అంబేద్కర్ గుడిసె వాసుల నగర్‌లో శ్యామల్ నాయక్ కళాకారుల బృందం ఆట పాటతో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూరయ్య సారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రలోభాలకు లోను కాకుండా ప్రజాభివృద్ధిని కోరుకునే అభ్యర్థికే ఓటు వేసి గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఓటు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరు ఓటు గురించి తెలుసుకోవాలని సూరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, నర్సయ్య, యాకయ్య, విజయ్, అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ప్రైవేటు ఆసుపత్రి వద్దు గవర్నమెంట్ ఆసుపత్రే ముద్దు

డా. పోరిక రవీందర్ నాయక్



**ములుగు, మే 1, ప్రభాతవార్త :**

ప్రైవేటు ఆసుపత్రి వద్దు, ప్రభుత్వ ఆసుపత్రే ముద్దనే నినాదంతో డా. పోరిక రవీందర్ నాయక్ ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 11 మంది గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవం పొందాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయనే స్వయంగా పాట రాసి పాడి వినిపించి, అందరికి పండ్లు పంపిణీ చేశారు.

## కొత్తూరు అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్



**ములుగు, మే 1, ప్రభాతవార్త :** ములుగు మండలం కొత్తూరు గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ అన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆయన బుధవారం పరామర్శించి వారిలో మనో ధైర్యంం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ఇండ్లు, బంగారం, పట్టా పాసు పుస్తకం, కొంత మొత్తంలో నగదును కోల్పోయారని తెలిపారు. సర్వం కోల్పోయిన ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షలు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట బొచ్చు సాంబయ్య, సతీష్ విక్రం, గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచారం కార్యదర్శి గెండెమీది వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు ఉచిత విద్య అవకాశం

**గణపురం, మే 1, ప్రభాతవార్త**

10వ తరగతిలో 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు హన్మకొండ నయీమ్ నగర్ లోని, రాజస్థాన్ కోటా మోషన్ జూనియర్ కాలేజిలో ఐఐటి, నీట్ మరియు ఇంటర్ కోచింగ్ లో 2సం. పూర్తి ఉచిత కోచింగ్, అలాగే 9.8 జిపిఎ సాధించిన విద్యార్థులకు కూడా ఐఐటి, నీట్ ఇంటర్ కోచింగ్ లో కాలేజీ ట్యూషన్ ఫీజు లో 50% రాయితీ ఇవ్వనున్నట్లు మోషన్ జూనియర్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఐఐటి, మెడికల్ సీట్లు సాధించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన మోషన్ కాలేజీ లో ప్రతిభ కలిగిన ఉత్తమ విద్యార్థులను గుర్తించి వారికి ఉచితంగా విద్యను అందివ్వనున్నట్లు మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలియజేశారు. మిగితా వివరాల కొరకు మోషన్ ఐఐటి, నీట్ జూనియర్ కాలేజీ నయీమ్ నగర్ హన్నకొండ బ్రాంచ్ నందు గాని లేదా 9703000850/51/52 సెల్ నంబర్స్ లలో సంప్రదించగలరని తెలిపారు.

## గంగా స్నానం చేసి గద్దెలకు చేరిక కారుకొండ సడాలమ్మ ..!

### గద్దెలపై కొలువు దీరిన సడాలమ్మకు భక్తుల పూజలు

### కారుకొండ సడాలమ్మకు పూజలు చేసి మొక్కులిచ్చిన ఆడబిడ్డలు

### మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ ఘనంగా నిర్వహణ



మేడారం, ప్రభాతవార్త :
భూపతిపురంలో కారుకొండ సడాలమ్మ పండుగను మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం నాడు గోదావరిలో గంగా స్నానం చేసి ప్రత్యేక పూజలు గద్దెలపై కొలువు దీరారు. బుధవారం వడ్డెలు, గ్రామపెద్దలు భూపతిపురంలోని గద్దెల నుంచి ఆడబిడ్డలు, ఉన్నటువంటి కాటాపురం సందర్శించారు. డోలు వాయిద్యాలతో ఈ గ్రామంలోని మైపతి దొరల వంశస్తులు అయిన ఆడబిడ్డల ఇండ్లకు చేరారు. మైపతిరావు, సన్యాసిరావు, కుమారుడు శ్రీనివాస్, సారలమ్మ, సడాలమ్మ దేవతకు పసుపు, కుంకుమలు పెట్టి చీరె, సారెలు సమర్పించారు. ఐలాపురంలోని మైపతిరావు, శ్రీనివాసరావు పెద్ద కుమారుడు మోహన్‌రావు ఇంట్లో దేవతకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోదరులకు గోపాలరావు, గీత కుమారుడు లక్ష్మయ్య, రాంబాయి, వారి కుమారుడు చుట్టు ఇండ్లవాళ్లు పోలెబాయిన పాయం, చిచ్చడి, కోరం వంశస్తులు మల్కం వంశస్తులు దేవతకు పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ రోజు రాత్రంతా ఎట్టి వంశస్తులు పండుగ నిర్వహిస్తామని, వడ్డెలు, ఎట్టి వంశస్తులు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు నిర్వహించే కారుకొండ సడాలమ్మ పండుగకు పెద్దలుగా తల్లడి లక్ష్మయ్య, తాటి మల్లయ్య, బడే రాంబాబు, తాటి లక్ష్మయ్య, ఎట్టి నాగేశ్వరరావు, ఎట్టి వెంకటేశ్వర్లు, బచ్చల రాములు, ఇంటిల్లిపాది, బయ్యక్కపేట నుంచి హనుమంతరావు, కామారం నుంచి మైపతి సంతోష్, అరుణకుమార్, ఎట్టి వంశస్తులు అయిన ఆడబిడ్డలు పండుగ నిర్వహణలో పాల్గొంటున్నారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ ఉపాధ్యక్షులుగా గుగులోతు కొమురెల్లి



రఘునాథపల్లి, మే 1 ప్రభాతవార్త :
మండలంలోని కుసుంబాయి బందతండా గ్రామానికిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు కొమురెల్లిని జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తు బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర నియామక పత్రం అందచేశారు. ఈసందర్బంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు కొమురెల్లి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సింగపురం ఇందిర, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మేకల నరేందర్, మాసంపల్లి లింగాజీ, లింగాల సుభాష్‌రెడ్డి, కోళ్లరవిగౌడ్, నునావత్ సుమన్, బాల్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

### అన్ని సంఘాలు కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలి

### కాటాపురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల ర్యాలీ

### గిరిజన సంఘం జిల్లా నాయకులు దుగ్గి చిరంజీవి పిలుపు

మేడారం, ప్రభాతవార్త :
కార్మికుల హక్కులను రాష్ట్రాలను పరిపాలిస్తున్న ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సీఐటీయూ అనుబంధ సంఘాలు ఆరోపించాయి. కార్మికుల దినోత్సవం అయిన మేడేను ఘనంగా నిర్వహించారు. తాడ్వాయి మండలంలోని కాటాపురంలో సీఐటీయూలో వివిధ విభాగాల సంఘాలు సంయుక్తంగా కార్మికుల దినోత్సవం నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు సంఘ సభ్యులు ఎర్రజెండాలను చేత పట్టుకుని నినాదాలు చేస్తూ గ్రామంలోని వీది రోడ్లలో ర్యాలీని నిర్వహించారు. జిల్లానాయకుడు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ .. కార్మికుల హక్కులను అమలు చేస్తామని బూటకపు వాగ్దానాలతో పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. కార్మికులంతా ఏకమై తమ హక్కులను సాధించుకోవడం కోసం ఉద్యమించాలన్నారు. సీఐటీయూ అనుబంధ సంఘం అయిన అంగన్‌వాడీ వర్కర్‌ల సంఘం, జిల్లా బాధ్యురాలు సమ్మక్క మాట్లాడుతూ .. ఎన్నో









యేండ్లుగా శ్రమకు తగిన ఫలితాన్ని పొందలేకపోతున్నామని అన్నారు. అన్ని ఉద్యోగ సంఘాలతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలకు కూడా జీతాలు అమలు చేస్తామని చెప్పడే తప్ప పాలక పక్షాలు తక్కువ వేతనం ఇస్తూ ఎక్కువ పనులు చేపిస్తున్నారని అన్నారు. పాలక వర్గాల నిరంకుశత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నుంచి సేవలందించిన నాయకులు పులి నర్సయ్యగౌడ్, సర్పంచ్‌ల సంఘం నుంచి మాజీ సర్పంచ్ పులి నర్సయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ దానుక నర్సింగారావు, టాపీ మేస్త్రీల సంఘం నుంచి చిట్టెనేని శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మిక సంఘం నుంచి ఎస్కే యాకూబ్, కొంకరి సత్యం, శబీర్, పోస్టు కార్మికుల సంఘం నుంచి బద్దెల వెంకన్న, బందెల సారయ్య, బందెల తిరుపతి, గంగెల్లి విజయ్‌కుమార్, అంగన్‌వాడీ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు సమ్మక్క, సరిత, తాపీ మేస్త్రీల సంఘం నుంచి పర్వతాల కృష్ణ, హమాలీ సంఘం నుంచి పల్నాటి నర్సింహులు, పల్నాటి రవి, తాపీ మేస్త్రీల యువజన విభాగం మారుతీ, ఎట్టి నరేష్, నామని శంకర్, వడ్డెర సంఘం నుంచి గురువయ్య, తాపీ మేస్త్రీల సీనియర్ నాయకులు కన్నమల శ్రీనివాస్, ఆళ్ళ రవి, తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్నా ఎండలు,అందోళనలో ప్రజలు

ప్రభాతవార్త కన్నాయిగూడెం
ఏజెన్సి కన్నాయిగూడెం మండలంలో తీవ్రమైన ఎండలు కొట్టుతున్నాయి, ప్రజలు బయటికి రావడనికి బయపడుతున్నారు. ఎండలతోపాటు ఉష్ణగ్రతతో కూడిన వడగాలులు వీస్తున్నాయి, మండలంలో వృద్దులు, చిన్నపిల్లలు వడదెబ్బ భారినా పడకుండా జాగ్రత పదవల్సినా అవసరం ఎంతైనా ఉంది, మండలంలో పెరిగినా ఉష్ణగ్రత, మండుతున్నా ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ వైద్య అధికారులు, పాలన వ్యవస్థ ప్రజలను అప్రమత్తం చేయ్యాల్సినా అవసరం ఎంతైనా ఉంది. మండలంలో కొన్ని గిరిజన గ్రామల్లో త్రాగు నీరు సమస్యలు తలేత్తే అవకాశం ఉంది. అలాగె మండలంలో వైద్యా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటు మండల ప్రజలకు సేవలు అందించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేయాలి...

### ప్రముఖ సిని నిర్మాత బండ్ల గణేష్

కాటారం, మే 1, ప్రభాతవార్త
కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు, ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ హాజరై మాట్లాడారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బండ్ల గణేష్ మాట్లాడుతూ..ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీధర్ బాబు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గలలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కావున ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడపగడపకు తిరుగుతూ వంశీకృష్ణగెలుపు కొసం కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో మన నాయకులు శ్రీధర్ బాబు గెలుపు కోసం ఎలాగైతే కష్టపడి 6 గ్యారంటీలను గడపగడపకి తీసుకెళ్లి విజయం సాధించామో త్వరలో జరుగనున్న లోక్ సభ ఎన్నికల్లో కూడా ఇంటింటికి 5 గ్యారెంటీ పథకాలను తీసుకెళ్లి పెద్దపల్లి పార్లమెంట్



నియోజకవర్గం లో అత్యధిక మెజారిటీ మన మంథని నియోజకవర్గం నుండి వచ్చెలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వారు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, కుంభం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...

### ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం, మే 1, ప్రభాతవార్త
గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో సైనికుల పనిచేసి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ సుధీర్ కుమార్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. సుధీర్ కుమార్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు విస్మరించి అబద్ధాల పునాదుల మీద పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి బుద్ది చెప్పాలని కోరారు. అనంతరం సీతారాంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య మంద లింగయ్య లను పరామర్శించారు అనంతరం కొండాపూర్ ఎంపీటిసి అశోక్ రెడ్డి సోదరుడు మంద జైపాల్ రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కేసిఆర్ రోడ్‌షోకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

ఇనుగుర్తి, మే 1, ప్రభాతవార్త
జిల్లా కేంద్రం మహబాద్‌లో జరుగుతున్న మాజీ సిఎం కేసిఆర్ రోడ్‌షోక్‌కు మండలంలోని చిన్ననాగారం గ్రామం నుండి గ్రామపార్టీ అధ్యక్షులు మద్దెల కరుణాకర్ ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి మాలోతు కవితకు మద్దతుగా బారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు భూక్య బాలాజీ నాయక్, బైరు కోమురయ్య, బొబ్బల ముత్తయ్య, బైరు భద్రయ్య, వడపల్లి కొండయ్య, చెడుపాక యాకుబ్, బైరు రమేష్, యూత్ నాయకులు వడపెల్లి సందీప్,



చెడుపాక సురేష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు



*పరకాల, మే 1, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు లభిస్తాయని వారా ల సంఘం నాయకులు అన్నారు. బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే మోలుగూరి భిక్షపతి సూచనల మేరకు మున్సిపల్ పరిధిలోని వడ్రంగి వాడ, గౌడ వాడ, కూరగాయల మార్కెట్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తానే దేశం అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నారు. మహిళలు, యువకుల చూపు కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లిందన్నారు. ప్రజలు దేశవ్యాప్తంగా గత 10ఏళ్లలో బిజెపి, బిఆర్ఎస్ దోపిడి పాలనతో విసిగిపోయారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ, మహిళలకు రూ.500లకే గ్యాస్ కనెక్షన్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్ హామీలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, కందుకూరి విద్యాసాగర్, యువజన నాయకులు కందు కూరి రాంప్రసాద్, లక్ష్మణ స్వామి, మురళీ, సాయి, నరేష్, శివ కుమార్, నర్సయ్య, సమ్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తిని కొనసాగించాలి

### ఘనంగా ఏఐటీయుసి ఆద్వర్యంలో మేడే ర్యాలీ




*భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త*

పోరాటయోధుల ఆశయాలను కొనసాగిస్తూ మేడే స్ఫూర్తితో కార్మికులు ముందుకు వెళ్లాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కోమురయ్య భవన్‌లో మేడే దినోత్సవంను పురస్కరించుకొని ఏఐటియుసి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ పతాకావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న నరేంద్రమోడి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రవేట్ విధానంను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపి ప్రభుత్వంకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని కోరారు. 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కొమురయ్య భవన్ నుండి 6 ఇంక్లయిన్ మీదుగా ఏఐటియుసి ఆద్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పట్టణమంతా ఎర్రబండాలతో ఎరుపెక్కింది. ఈ కార్యక్రమంలో బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు సుధాకర్‌రెడ్డి, గంగసరపు శ్రీనివాస్, ఎం విజేందర్, ఎండి ఆసీఫ్‌పాష, పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్, జోసఫ్, తాళ్ల పోశం తదితరులు పాల్గోన్నారు.

## పకడ్బందిగా పోలింగ్ విధులు నిర్వహించేలా పిఓలు, ఓపివోలు సన్నద్ధం కావాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**
**-పోలింగ్ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**
**-ప్రతి పోలింగ్ అధికారి హ్యాండ్ బుక్ ను రెండు, మూడు సార్లు చదవాలి**
**-జిల్లా కేంద్రంలోని మాంటిసోరి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పిఓలు, ఎపిఓల శిక్షణా కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పిఓలు, ఓపిఓలు పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాంటిసోరి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పోలింగ్ అధికారులకు ఏర్పాట్లు చేసిన శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని పిఓలు, ఏపిఓలకు మే 1, 2 తేదిలలోనే, ఓపివోలకు 3వ తేదిన మూడు రోజుల పాటు పోలింగ్ నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. గతంలో ఎన్నికల సంగం ఎప్పటి కపుడు తెస్తున్న మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఎన్నికల కమీషన్ నూతన మార్గదర్శకాలను జారీ చేస్తున్నదని, నిబంధనలను పాటిస్తూ పకడ్బందిగా ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మే 13 న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందిగా పోలింగ్ నిర్వహించుటకు సిబ్బంది పోలింగ్ ప్రారంభం నుండి ముగిసే వరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదివి సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సమయంలో ఏదైన సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గతంలో అనేకమార్లు పోలింగ్ విధులు నిర్వహిం చినప్పటికి ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుం టాయని, అధికారులు ఎవరూ అతి విశ్వాసం ప్రదర్శించొద్దని ఆయన సూచించారు. మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత త్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, సి.ఆర్.సి చేయడం మర్చిపోతే, కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని అందువల్ల తప్పనిసరిగా సి.ఆర్.సి జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలన్నారు. ఓటర్ వివరాలు నమోదు చేసే 17ఏ రిజిస్టర్, టెండర్ ఓటు రిజిస్టర్ 17సి, పిఓ డైరీ, పిఓ డిక్లరేషన్ వంటి ఫార్మాట్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వరంగల్. పార్లమెంటు ఎన్నికల్లో 42 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారని అందువల్ల 3 బాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉన్నట్లు తెలిపారు. బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ అనుసంధానంపై మాస్టర్ ట్రైనర్లు సూచించిన విధంగా స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ఇచ్చిన ఆప్షన్ మేరకు నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుటకు అలాగే మరోక ఆప్షన్ మేరకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలో ఓటు హక్కు విని యోగానికి ప్రత్యేక సెలవు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మేనేజ్మెంట్ అధికారులు శామ్యూల్, అవినాష్, ఆర్డిఓ, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగిలాల్ పాల్గొన్నారు.

## అక్రమ కేసులు భయపడం

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆరోపించారు. బుధవారం వరంగల్ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వారు అన్యాయంగా కేసులు పెట్టడం, అక్రమంగా అరెస్టులు చేయడం చేస్తున్నారని, అక్రమ కేసులకు భయపడేది లేదని హెచ్చరించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ ఉద్యమకారుడైన మరుపల్లి రవిపై బలవంతంగా ఎస్టీ,ఎస్సీ కేసు పెట్టారని, అధికారుల పార్టీ నాయకులు అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులకు పోలీసులు వంత పాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల వికృత చేష్టల సంగతి త్వరలో బయటపెడుతానని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ మరుపల్లి భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామిపాల్గొన్నారు.



# ఒక వైపు ఎండ వాత !

మొదటి పేజి తరువాయి

ఒకవైపు భగభగమండే సూర్యకిరణాలు పెరుగుతున్న వాతలతో జనం తల్లడిల్లుతున్నారు. వడగాలి ఊపిరి సలపనివ్వడం లేదు. దీనికి తోడు ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల దాకా ఎన్నికల ప్రచార రథాల మోత. ఎండ వేడి భరించలేక మధ్యాహ్నం వేళ కొద్ది సేపు కునుకు తీయాలనుకున్న ప్రజల పాలిట శాపంగా మారుతున్నది. ఒకదాని తర్వాత ఒకటి చొప్పున ప్రధాన పార్టీల ప్రచార రథాలు చేసే గోలకు జనం అలమటించి పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అంతేగకుండా ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు గానీ, లేదా అత్యవసరమైన విషయాన్ని ఇతరులకు చేరవేయాలని సెల్‌లు ఉపయోగించే క్రమంలో ప్రచార రథాల గోల తీవ్ర ఆటంకంగా మారుతున్నది. వడగాలులతో వేడి వాతావరణం పర్యవసానంగా ప్రజలు సతమతమవతున్నారు. గడుప దాటే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి సమయంలో ఎన్నికల ప్రచార రథాల గోల ప్రజలను మరింత అల్లకల్లోలం సృష్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలకు ముందు ప్రలోభం

### -ఆ తర్వాత స్వలాభం
### -అనంతరం ప్రజలకు సంక్షోభం

*పరకాల- ప్రభాతవార్త*

ఎన్నికలంటే కొందరు నాయకులకు మాత్రమే పండుగల మారి పోయాయి. గ్రామాల్లో ఉండే దిగువశ్రేణి నాయకులు ప్రజలను మొదట ప్రచారానికి రావాలని రూ.200 నుంచి రూ.300 వరకు ఇస్తామని ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఇలాంటి ప్రస్తుత సమయంలో ఎలాంటి కూలి పనులు లేక ఖాళీగా ఉంటున్నారు. ప్రజలు ఏదో వెళ్లి వస్తే రోజు ఖర్చు అన్న లభిస్తుందని ఆశతో వెళ్తున్నారు. అలా వెళ్తున్న జనం ఆ పార్టీకి సంబంధించిన వారు కారు. వాళ్లే ఇతర పార్టీల ప్రచారానికి కూడా తరలి పోతున్నారు. ఆ జనాలకు చూసి భారీ జన సందోహంగా రాష్ట్ర నేతలు సంబర పడిపోతున్నారు. అయితే ఆయా పార్టీల ప్రచార సభలకు హాజరయ్యే ప్రజలకు వారి మనోభిష్టం ప్రకారం ఒక్క పార్టీ అభిమానులు సభలకు హాజరవుతున్నంత మాత్రం వారంతా పార్టీ వారేనని నమ్ముతున్న అధినాయకులకు కూడా ఆ విషయం తెలుసు. ఇక్కడో విషయం ప్రధానంగా ప్రస్తావించకుండా మోసగిస్తున్నారు. ఆయా వాడల లీడర్ల వద్ద పేరు నమోదు చేసుకొని సభలో పాల్గొన్న వారికి డబ్బులు ఇవ్వకపోవడం గొడవలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. కొందరు నాయకులపై దాడి చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇది ఎన్నికల ముందు ప్రలోభాలకు గురి చేసి పబ్బం గుడపుకోవడం ప్రస్తుత రాజనీతి. ఎన్నికల తర్వాత స్వలాభాన్నే చూసుకోవడం గెలిచిన నేత నైజం. ఎప్పటికీ ఏ నాయకుడికి పాలనలోనైనా సంక్షేభానికి గురిఅయ్యేది జనమే.

## మేడే ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

మేడు ఉత్సవాల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి డా.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు. లష్కర్ బజార్, హమాలీలు, ప్లంబర్ అసోసియేషన్, న్యూశాయంపేట, పెద్దమ్మకుంట వద్ద నిర్మించిన కార్మిక భవన్‌లో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కార్మిక పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ హనుమకొండ నగరంలో కార్మికుల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. రూ.రెండు కోట్లు కార్మిక భవనానికి గత ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరు చేయించారు. ఈ ప్రభుత్వం ఆ నిధులు రాకుండా అడ్డుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరవ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్ధన్‌గౌడ్, కార్మిక సంఘాల నాయకులు డా.పుల్లా శ్రీనివాస్, ఎంజాల మల్లేశం, కొమురయ్య, రవి, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే అన్ని వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



*సంగెం, మే 1, ప్రభాతవార్త:*

దేశంలోనే అన్ని వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ధ్యేయం అని పరికాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న కడియం కావ్య గెలుపు కోసము పరికాల నియోజకవర్గంలో ప్రకాష్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇందులో బాగంగానే సంగెం మండల పరిధిలోని గౌచర్ల, కాట్రపల్లి, కుంటపల్లి గ్రామాల్లో ప్రచారం చేపట్లారు. సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మధవ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలో అన్ని కుల, మత వర్గాలకు చెందిన కుటుంబాలు పరిపుష్టికంగా అభివృద్ధి చెందాలంటే ఒక కాంగ్రెస్‌కే సాధ్యపడుతుందని అన్ని కుల మతాలను సమాంతర స్థాయి చూడలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని భారతదేశ సౌభ్రతత్వము కాపాడుకోవాలంటే కాంగ్రెస్‌కు మాత్రమే ఓటు వేయాల్సి న సమయం ఆసన్నమయినదని తెలిపారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేసిన అనేక సంక్షేమ అభివృద్ధి పనులను ఈ సమావేశంలో సంక్షిప్తంగా ప్రజలకు వివరించారు. బీజేపికి ఓటు వేస్తే ప్రమాదములో చిక్కుకున్నట్లేనని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఇక కనుమరుగైయ్యే స్థితికి దిగజారిపోయిందని ఇది మింగుడు పడగ మానసిక స్థితి కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం పై మూడు నెలలకే దుష్ప్రచారం మొదలిపెట్టి రైతులను అడ్డుపెట్టుకొని నికృష్ట ప్రచారం చేస్తూ మతి భ్రమించి వారు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని గత పదేండ్లలో కుటుంబ పాలన నడిపించిన కేసిఆరన ప్రభుత్వము ఎలగబెట్టిన పాలనపై ఎమ్మెల్యే దూయ్యబట్టారు. రాష్ట్రంలో రాబోయే రోజులలో రైతులకు కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగానికి కరెంటు ఎలాంటి కోతలు లేకుండా 24 గంటలు కరెంటు ఇవ్వడానికి సిద్ధముగా ఉందని రైతులకు అన్ని విదాలుగా ఆదుకోవడానికి ప్రణాళిక బద్దంగా ముందుగు వెలుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన అన్ని హామిలను పక్కాగా అముల చేసి తీరుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల ప్రచారములో కేసిఆర్ కుటుంబం చెబుతున్న నక్కజిత్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఇదివరికే వారి మాటలకు మోసపోయి వారికి కుటుంబాన్ని బాగు చేశారు అని అన్నారు. ఈ ఎన్నికలలో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్యను అత్యధిక మెజార్టితో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క కార్యకర్త మొదలుకోని జిల్లా నాయకులు వరకు సైనికులిగా పని చేసి, కాంగ్రెస్ పార్టీని గెలిపించి, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాలని రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవ రెడ్డి, ఎంపీపీ కందకట్ల కళావతి, ఎంపీటీసీలు దుర్గారావు, సంపత్ రెడ్డి, జీ. వీరమ్మ సొసైటీ చైర్మన్ సంపత్ గౌడ్, పరికాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్, జనామ రమేష్ నాయకులు సోమిడి అంజన్‌రావు, గుమ్మడి హరిబాబు, అచ్చ నాగరాజు, ఎండి పాషా, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు మాజీ సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు, కందికొండ వెంకన్న, ఇటిక సుమన్, నాంపెల్లి రాంబాబు, మైనాల రవీందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర ఎంతోకీలకం

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

లోక్‌సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర ఎంతోకీలకం అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం జిల్లాలోని సెయింట్ మెరీస్ హైస్కూల్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పరిశీలించారు. పోలింగ్‌రోజు మే 13న నిర్వహించే ఎన్నికల విదులు, మాక్‌పోలింగ్ విధానంపై పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ నిపుణుల ద్వారా ఈశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గం నుంచి 288, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి 340మంది హాజరైనట్లు తెలిపారు. ఈ మేరకు ఎన్నికల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల పోలింగ్‌రోజున ఉదయం అందరూ పొలిటికల్ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాత్రమే మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈవీఎం, వీవీప్యాట్‌లకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఈ మేరకు మాక్‌పోలింగ్ పై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. హెల్ప్‌డెస్క్ పని విధానాన్ని తనిఖీ చేసి శిక్షణకేంద్రంలో తాగునీరు, తదితర మౌలిక సదుపాయాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఏఆర్వోలు, ఆర్డీవోలు డి.కొము రయ్య, డీఎస్.వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, తహసీల్దార్ డి.వెంకటేశ్వర్లు, వెంకన్న, ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్లు విజయ్ కుమార్, రాజేష్‌కుమార్ హరిప్రసాద్, శిక్షణా నిపుణులు రాజేందర్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నాం

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ తీరును హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, అదనపు ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ తీరును వివరిస్తూ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గంలు ఉన్నాయని, జనగామ, యాదాద్రి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోను, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్‌లు వరంగల్ 15ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గంలలో ఉన్నాయన్నారు. ఓటరు సమాచార స్లిప్‌లను బీఎల్ఓలతో ఇంటింటికి తిరిగి ప్రతీ ఓటరుకు అందచేస్తున్నామన్నారు. పోలింగ్ అధికారులకు ఎన్నికల పోలింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ర్యాన్డమైజేషన్ ప్రక్రియను వివరించారు. చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచామని, ఫ్లయింగ్‌స్క్వాడ్, ఎస్ఎస్‌టి, వీఎస్‌టీ టీమ్‌లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, సీ-విజిల్, 1950కాల్ సెంటర్ ద్వారా కంట్రోల్‌రూంకు వస్తున్న ఫిర్యాదులు నమోదుచేస్తూ పరిష్కరిస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్వీకరణకు నియోజకవర్గ పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హోమ్ ఓటింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటుహక్కు నమోదు చేసుకున్న వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిబంధనల ప్రకారం చేపడుతున్న ఏర్పాట్లతోపాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా తాగునీటి ఏర్పాట్లు, వైద్యశిబిరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీసీఈవో అనిల్‌కుమార్, ఎంసీసీ నోడల్ అధికారి నరేంద్ర, ఎంసీఎంసీ నోడల్ అధికారి శ్రీనివాసరావు, స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ పార్టీలో చేరిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు

*రాయపర్తి, మే 01, ప్రభాతవార్త:*



రాయపర్తి మండలం కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నుండి అధ్యక్షులు కార్యదర్శులు డైరెక్టర్లు సంఘంలోని 20 మంది సభ్యులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు రేవంత్ రెడ్డి చేసే అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలు సంక్షేమ పథకాలు ఫ్రీ బస్ గృహ జ్యోతి సంబంధించిన పథకాలు బాగున్నాయని అలాగే మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు 50 సంవత్సరాలకే సంఘంలోని సభ్యుల పెన్షన్ ఇవ్వాలని. కోరుకుంటూ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హను మాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిల్లి కొమురయ్య అధ్యక్షులు చెవ్వ యాకయ్య ప్రధాన కార్యదర్శి పూజారి సంతోష్ ఉప సర్పంచ్ సంఘం డైరెక్టర్లు ముద్రబోయిన చిన్న వెంకన్న, బండారి శ్రీను సోడెపు ఉప్పలయ్య, కుక్కల నరేష్, సోడెపు రాజు, గుబ రాజు, చేరినారు. ఇందులో సోడపు శ్రీనివాస్ కుంట రమేష్, పూజారి శ్రీను, భాష బోయిన సుధా కర్, ముద్రబోయిన నాగరాజ్ ముద్రబోయన శ్రీకాంత్, కుక్కల చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని అభినందించిన నాగుర్ల

*నడికూడ,ప్రభాతవార్త:*

పదవ తరగతిలో 10బై10 జిపిఏ సాదించిన విద్యార్థిని గాయత్రిని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న అభినందించారు. నడికూడ మండల కేంద్రానికి చెందిన ఆరెకుల సంక్షేమ సంఘం మండల అద్యక్షుడు లోకటి నగేష్ కుమర్తె గాయత్రిని వారి నివాసంలో నాగుర్ల వెంకన్న సన్మానించి అభినందించారు. ఉన్నత చదువుల్లో కూడా ఇలాగే మెరిట్ సాదించాలని ఆశీర్వదించారు. వెంకన్నతో పాటు ఆరె కుల రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రైతు రక్షణ సమితి నాయకులు వరికెల కిషన్‌రావు, హింగె భాస్కర్, వాంకె రాజు, ఆరెకుల సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

*నడికూడ,ప్రభాతవార్త:*



అంతర్జాతీయ కార్మికుల దినం సంద ర్భంగా మే 1వ తేదీనా మే డేను కార్మికులు ఘనంగా వేడుకలు జరుపు కున్నారు. నడికూడ మండల గ్రామాల్లో కార్మిక సంఘాల ఆద్వ ర్యంలో జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

# మృతుడి కటుంబానికి నిత్యావసరాలు అందచేత

*పాలకుర్తి, మే 1 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన చిలుకమారి సోమనారాయణ అనారోగనయంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ అందించారు. ఈకార్యక్రమానికి సహకరించిన చిదురాల శ్రీనివాస్, టీచర్ గడ్డం శ్రీను ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబసభ్యులు, ట్రస్టు ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## ఘనంగా జిల్లాకేంద్రంలో మేడే దినోత్సవ వేడుకలు

**జనగామ టౌన్, మే 1 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలో మే డే సందర్భంగా సీపీఐ, ఏఐటీయుసీ కార్మికులు జనగామ వ్యవసాయ మార్కెట్‌లోగల జెండా గద్దెలపై ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం టీసీ జిల్లా నాయకులు గుండెల్లి రాజు, బుడిగ వీరస్వామి జెండాలు ఆవిష్కరించారు. షాప్స్ అండ్ గ్రెయిన్ మార్కెట్ హామాలీ యూనియన్ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి చామకూర యాకూబ్ జెండా ఆవిష్కరణ చేయగా, ఏఐటీయుసీ జెండాగడ్డపై జిల్లా అధ్యక్షులు కేమిడి మల్లయ్య జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా సీపీఐ జగనామ జిల్లా పార్టీ కార్యాలయంపై వాటి జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డాపై ఏఐటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. సీపీఐ పట్టణ కార్యాలయంపై సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న జెండా ఎగురవేశారు. అనంతరం కార్మికులనుద్దేశించి సిహెచ్.రాజారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు రాజారెడ్డి, ఆకుల శ్రీనివాస్, కామెడి మల్లయ్య, బుడిగ వీరస్వామి, గుండెల్లిరాజు, చామకూర యాకూబ్, గొలనుకొండ నాగరాజు, శంకర్, కొలిపాక శ్రీనివాస్, తిప్పరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

**-జిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..:**

జనగామ జిల్లాకేంద్రంలో మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం జిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఆటోయూనియన్ జనగామ మండల అధ్యక్షులు నామాల నరసింహగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జనగామ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ చౌరస్తాలోని బీఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ఆటోయూనియన్ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరి విముక్తి నుంచి ఎనిమిది గంటల పనివిధానం ఉండాలని 1886లో చికాగోలో హే మార్కెట్‌లో పుట్టినటువంటి ఈ ఉద్యమం ప్రపంచ స్థాయిలో జరిగి ఎనిమిదిగంటల పనివిధానాన్ని కార్మికులు సాధించుకున్నారని వివరించారు. జనగామ జిల్లా ఆటోడ్రైవర్ సోదరులకు, కార్మికులకు ప్రపంచ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో లింగాలఘణపురం మండల అధ్యక్షుడు నల్ల మల్లయ్య, జనగామ మండల ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, జనగామ మండల ఉపాధ్యక్షులు ఆత్మకూరి కిషన్, ఎండి.ఫయాజ్, చీరకుమార్, కొల్లూరి భాస్కర్, డ్రైవర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాలు..

**జనగామ, మే 1 ప్రభాతవార్త :**

విద్యుత్ సంస్థ భద్రతవారోత్సవాలను బుధవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు తెలియచేశారు. ఈసందర్భంగా బుధవారం రఘునాథపల్లిలో భద్రత వారోత్సవాల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు, విద్యుత్ వినియోగదారులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సభ అనంతరం వాల్‌పోస్టర్లు, పాంప్లెంట్లు విడుదల చేశారు. అనంతరం విద్యుత్ వినియోగదారులకు, సిబ్బందికి విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ జయరాజ్, మనోహర్ ఏడీ, విద్యుత్ సిబ్బంది రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈనెల 2వ తేదీన జనగామ మండలంలో, 3వ తేదీన దేవరుప్పుల, 4న బచ్చన్నపేట, 6వ తేదీన లింగాలఘణపురం, 7వ తేదీన తరిగొప్పుల, నర్మెట మండలాల్లో విద్యుత్ సంస్థ భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు.




# కోదండరామా.. ఇదేమీరామా..!

**శ్రీకోదండరాముని కనుచూపు మేరనుంచే కబేళాలకు తరలింపు..!!**

**పట్టించుకోని దేవాదాయ, పోలీసుశాఖ అధిక్వారులు**

**ఆదాయమే పరమావధి.. అక్కడ ఏం జరిగితే మాకేం..!?**





**లింగాలఘణపురం, మే 1 ప్రభాతవార్త:**

ఒకప్పుడు దేవాలయ దూపదీప నైవేద్యంకింద ఏర్పాటు చేసిన పశువుల సంత రైతులకు ఎంతగానో ఉపయోగపడగా... అదే సంత నేడు పశువులను కబేళాలను తరలించే అడ్డాగా మారి వాటిని వాహనాలలో విచక్షణారహితంగా ఇష్టారాజ్యంగా తరలిస్తుండడంతో మూగజీవాలైన పశువులు నిస్సహాయమైన దయనీయమైన స్థితిలో కబేళాలకు వెళ్లుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు టెండర్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని మాత్రమే చూస్తు సంతలో ఏం జరుగుతుందనేది పట్టించుకోకపోవడం మూగజీవాలైన వాటికి శాపంగా మారుతుంది... జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానం ఆవరణంలో ప్రతీ శుక్రవారం పశువుల సంత నిర్వహిస్తారు. ఈసంతకు మన తెలంగాణ జిల్లాల నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ నుంచి కూడా వ్యాపారస్తులు వస్తూ పోతుంటారు. ఈ సంతను రైతుల అవసరాలకోసం కోడెలు, ఎద్దులు, పాడిరైతులకోసం ఆవులు, ముర్రా జాతి బర్రెలకు సంబంధించి ఏర్పాటు చేశారు. కానీ అది ప్రస్తుతం కబేళాలకు మాత్రమే తరలించే సంతగా మారిపోయింది. మూగజీవులను చిన్నాపెద్దది వ్యవసాయానికి పనికి వచ్చేది పాడి రైతుకు పనికి వచ్చేది ఏదైనా సరే కబేళాలకు వెళ్లాల్సిందే. ఈ సంతకు వచ్చిన పశువులు కబేళాలకు వెళ్లాల్సిందే. పూర్వకాలంలో బాలనర్సింహాస్వామి రాతివిగ్రహం, పుట్ట ఉండేదని, దానిముందు ఆంజనేయస్వామి విగ్రహం, రావిచెట్టు ఉండేదని, ఇక్కడ ప్రతీ శుక్రవారం జాతర జరుగుతుండేదని, నవాబుపేట గ్రామరాణి కీ.శే.బి.వెంకట మాలతీబాయి కలలో శ్రీకోదండరాముడు దర్శనమిచ్చి రామమందిరం నిర్మించమని కోరగా 1945సంవత్సరంలో ఆమె శ్రీ కోదండ రామస్వామి దేవాలయం పాంచరాత్ర ఆగమ సిద్ధాంతము అనుసరించి నిర్మించారు. ఈ దేవాలయానికి దూపదీప నైవేద్యం కోసం అక్కడ ఉన్న 10ఎకరాల 26గుంటల భూమిని దేవునిపేరున పట్టాచేయించారు. ఈ భూమిని దేవాలయ అభివృద్ధికోసం ప్రతీ శుక్రవారం పశువుల అంగడి ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అంగడి (సంత) దినదినాభివృద్ధిచెంది ప్రతీ సంవత్సరం వేలం పాటల ద్వారా కోటిరూపాయలకు పైగా ఆదాయం సమకూర్చుకుంటుంది. కానీ, దేవాదాయశాఖ పశువుల సంతలో పశువులు రైతులు కొనుగోలు చేస్తున్నారా లేక ఏం చేస్తున్నారనేది మాత్రం పట్టించుకోకపోవడంతో కబేళాలకు తరలించే అడ్డాగా మాత్రమే నెలకొంది. పశువులను కబేళాలకు తరలించే టాటాఏసీలో ఒకటిరెండు ఎక్కాల్సి ఉండగా వాటిల్లో ఐదారు ఎక్కించడం, డీసీఎంలలో ఐతే ఇష్టారాజ్యంగా ఒకదానిపై మరొకటి ఎక్కించి తీసుకెళ్లడం ఇక్కడ పరిపాటిగా జరుగుతుంది. అయినా ఇవేమీ మాకు పట్టదన్నట్లుగా అటుదేవాదాయశాఖ ఇటు పోలీసు యంత్రాంగం చూస్తుండిపోవడం విస్మయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా దేవాదాయశాఖ టెండర్లు పిలిచి డబ్బులు తీసుకోవడమే కాకుండా సంతలో ఏం జరుగుతుందనే దానిపై దేవాదాయశాఖతోపాటు పోలీసులు దృష్టిసారించాలని కొందరు రైతులు వాపోతున్నారు.

## ఎండాకాలంలో పశువుల సంరక్షణకు పన్నెండుసూత్రాలు..

**జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి మనోహర్**

**జనగామ టౌన్, మే 1 ప్రభాతవార్త :**



ఎండాకాలంలో పశువుల సంరక్షణకు 12సూత్రాలు పాటించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్ తెలియచేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గతంలో కన్నా వేసవి ఉష్ణోగ్రతలు ఈసారి ఎక్కువగా నమోదు అవుతున్నాయని, వేసవిలో తీవ్రమైన ఎండలవలన వడగాల్పుల వలన పశువులు, గొర్రెలు, కోళ్ల వడదెబ్బకు గురై ఉత్పాదక శక్తి కోల్పోవడమే కాకుండా కొన్ని సందర్భాలలో మరణంకూడా సంభవించే అవకాశం ఉందన్నారు. వేసవిలో వీస్తున్న వేడి వడగాల్పుల నుంచి తప్పించుకునేందుకు ఈ కింది సూచనలు పాటించాలని తెలిపారు.

1. పశువులు, గొర్రెలు, మేకలు వీలైనంత వరకు ఉదయం, సాయంత్రం చల్లటి వేళల్లో మాత్రమే మేతకొరకు బయటకు తీసుకవెళ్లాలని తెలిపారు.
2. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు కొట్టాలలోనే ఉంచాలన్నారు.
3. కొట్టాలు, షెడ్డు చుట్టుపక్కల నీడనిచ్చే చెట్లను విరివిగా పెంచాలన్నారు.
4. పశుగ్రాస వసతి ఉన్నవారు షెడ్డులోపలే మేపడం మంచిదన్నారు.
5. పగటి సమయాల్లో కొట్టాలకు, షెడ్‌లకు గోనెసంచులు కట్టి తరుచుగా తడపడం వల్ల షెడ్డులోపల చల్లగా ఉండేవిధంగా చూడాలన్నారు.
6. వేసవిలో తగినంత పరిశుభ్రమైన చల్లని నీరు అందుబాటులో ఎల్లవేళలా ఉంచాలన్నారు.



7. వేసవిలో ప్రతీ పశువుకు రోజు ఒక్కంటికి 60నుంచి 70లీటర్ల తాగునీరు అవసరం ఉంటుందని, వీలైనంత ఎక్కువగా చల్లని నీరు అందుబాటులో ఉంచాలన్నారు.
8. దానా పెట్టినప్పుడు తడిపి ఇవ్వడం అవసరం అని తెలియచేశారు.
9. వాణిద్యపరంగా పాడిపశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం చేపట్టేవారు షెడ్లలో ఫ్యాన్లు, స్ప్రింకర్స్, ఫాగర్స్ ఏర్పాటు చేసుకొని ఉష్ణోగ్రతలను తగ్గించుకోవాలన్నారు.
10. దానాతోపాటు లవణ మిశ్రమం, పుష్కలంగా స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వడం వలన పశువులు బలహీన పడకుండా త్వరగా డీహైడ్రేషన్‌కు గురికాకుండా, వడదెబ్బ తాకకుండా కాపాడుకోవచ్చునన్నారు.
11. వేసవి తాపానికి వడదెబ్బకు గురైన పశువుల శరీర ఉష్ణోగ్రత పెరిగి భారంగా శ్వాసతీస్తూ బాధపడుతుంటాయని, అలాంటి పశువులును తలను, శరీర భాగాలను నీటితో తడుపుతూ సమీప పశువైద్యాధికారిచే చికిత్స చేయించాలన్నారు.
12. ఇలా చేస్తే పశువుల ఉత్పాదక శక్తి తగ్గకుండా చూసుకోవచ్చునని, మరణాలను కూడా పూర్తిగా నివారించవచ్చునన్నారు.

అదేవిధంగా చుట్టుపక్కల తిరగాడే కుక్కలకు, పక్షులకు, పిచ్చుకలకు నీరు అందేవిధంగా సమీపంలో అనువైన ప్రాంతంలో నీటితొట్టెలు ఏర్పాటు చేసి పశుపక్షాదులపట్ల ఉదారతను, దాతృత్వమును చాటుకోవాలని కోరారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా మేడే ఉత్సవాలు



**తరిగొప్పుల, మే 1 ప్రభాతవార్త :**

మే డే పోరాట స్ఫూర్తితో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతంచేసి హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి హమాలీ కార్మికులకు అసంఘటిత రంగ కార్మికులకు పదిలక్షల ప్రమాదబీమా, ఇన్సూరెన్స్ కల్పించాలని మండల వ్యాప్తంగా తరిగొప్పుల, పోతారం, నర్సాపూర, అక్కరాజుపల్లి, అబ్దుల్‌నాగారం, సోలిపురం, అంకుషాపురం, బంజరుపల్లి, బొంతగట్టునాగారం గ్రామాలలో మేడే ఉత్సవాలను కార్మికులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయు తరిగొప్పుల మండల కార్యదర్శి పాండాల అంజయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల బుచ్చయ్య, శ్రీనివాస్, సుంకురాజు, ఎండబట్ల కుమారస్వామి, కిష్టయ్య, రమేష్, పొన్నం భిక్షపతి, గట్టయ్య, పాండ్యాల రాజు, గుంటిరాజు, వెంకటయ్య, నరేష్, హమాలీ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు పదవీ విరమణ

**ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :**

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ ప్రొ.జ్యోతి, కళాశాల అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, వెంకటేశ్వర్లు ఒక కమిట్మెంట్ అధ్యాపకుడని అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ సరళదేవి, కళాశాల స్టాఫ్ క్లబ్ అధ్యక్షులు డా.కర్ణాకర్‌రావు, వైస్‌ప్రిన్సిపాల్ డా.రమేష్, డాక్టర్ శ్రీధర్‌కుమార్, డా.సుభాష్, డా.బక్కిశ్రీను, డా.ప్రవీణ్, డా.చిర్రరాజు, డా.రాంబాబు, డా.సురేష్, డా.సదాశివ్, డా.సదానందం, డా.సత్యం పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి**

**చింతమల్ల రంగయ్య**

*నర్సంపేట, మే 1, ప్రభాతవార్త*

మేడే స్ఫూర్తితో ప్రజలందరు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని 11 సెంటర్లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. అనంతరం వరంగల్ రోడ్డు కూడలి వద్ద సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన వీరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులను గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పనిదినాన్ని సాధించి పెట్టిందని కార్మికులతో 24గంటల పనిచేసే దాస్యం సంకెలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరు కలిసి జరుపుకోవాలని వారి హక్కులను భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కలను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, రుద్రారపు లక్ష్మి, శాఖ కార్యదర్శులు ఇప్ప సతీష్, ఎండి ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, కలకోటి అనిల్, జగన్నాథం కార్తిక్, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర, యాగలక్ష్మి, ఇటిపాముల వెంకన్న, కొండి మల్లన్న, దాసరి నరేష్, ప్రశాంత్, రజిత, చందు లక్ష్మి, నారాయణ, ప్రియాంక గోపి, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

**-ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో....**

పెరిగిపోతున్న దోపిడి మతోన్మాద నియంతృత్వ విధానాలకు ప్రత్యామ్నాయం కేవలం ఎర్రజెండా అని ఆ దిశలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని ప్రజలు వామపక్ష సామాజిక శక్తులను ఆదరించాలని అప్పుడే అసమానతలు లేని సమాజం సాధ్యమవుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంఓలని మల్లంపల్లి రోడ్డు, జ్యోతిబసునగర్, కారల్‌మార్క్స్ కాలనీ, అంగడిసెంటర్, మున్సిపల్ కార్యాలయం పార్టీ డివిజన్ కార్యాలయం ఓంకార్ భవన్‌ల వద్ద ఎర్రజెండాలను ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున కార్మిక ఐక్యతను చాటుతూ నినాధాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ పట్టణ నాయకులు ఉప్పుల పద్మ, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి మాసూక్, కుక్కల యాకయ్య, మోటం సురేష్, బండారు మల్లేష్, జన్ను జమున, గణిపాక బిందు, ఈర్ల రాజు, మహమ్మద్ మాషుక్ తదితరులు పాల్గొన్నారు.

**-బిఆర్‌టియు ఆధ్వర్యంలో...**

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలైన హమాలీయూనియన్, ఆటో, రిక్షా కార్మిక సంఘం, ప్రైవేటు స్కూల్ డ్రైవర్స్ యూనియన్, ఆల్ షాప్ గుమాస్తాలు,



ఐస్‌క్రీమ్ వర్కర్ల యూనియన్ల ఆధ్వర్యంలో మేడే జెండాలు ఎగురవేసి ఘనంగా మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్, దాడువాయి యూనియన్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల రవి, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసి నర్సింగరావు, సమ్మయ్య, రిక్షా యూనియన్ గౌరవధ్యక్షుడు మేడిద శ్రీనివాస్, మేడే ఉత్సవాల అధ్యక్షుడు సాంబమూర్తి నాయకులు పెరుమాండ్ల రవి, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసి నర్సింగరావు, సమ్మయ్య, రిక్షాయూనియన్ గౌరవాధ్యక్షుడు మేడిద శ్రీనివాస్, మేడే ఉత్సవాల అధ్యక్షుడు సాంబమూర్తి, నాయకులు గాండ్ల రాములు, అనిల్, అల్వాల రాజు, బొచ్చు భాస్కర్, గజ్జల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

నెక్కొండ మండల కేంద్రంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ సెంటర్లో పనికర గుడిసెల దగ్గర ఏఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు జెండాను ఆవిష్కరించగా ఏఐటియూసి అనుబంధ సంఘాలు రెయిన్బో పెయింటర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఈదునూరి అనిల్ అంబేద్కర్ సెంటర్లో గుమస్తాల యూనియన్ అధ్యక్షులు రామారపు లింగయ్య అండర్ బ్రిడ్జి బస్టాండ్ కూడలిలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైదం రాజు, లైశెట్టి వినయ్, మాంకాల మధు, కందిక శ్రీనివాస్, అజయ్‌కళ్యాణ్, దంతాల శ్యామ్, తాటికాయల యాకయ్య, దంతాల యాకయ్య, కనుకుల దేవపాల మైదం యాకయ్య సింగం వెంటలక్ష్మి, జన్ను రమేష్, సాదనబోయిన వీరస్వామి, చిలకలపల్లి శ్రీనివాస్, సుగుణమ్మ, బాగతి బిక్షపతి దూలం రజిత, తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

కార్మికులు హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని తాడు అడ్వయిజర్ బోర్డు మెంబర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో తాడు ఆధ్వర్యంలో మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు ఐక్యమత్యంగా ఉండి నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడు మండల సలహాదారులు మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ సుంకరి సంతోష్, బాబురావు, కందిపల్లి శంకర్, అంబీరి రమేష్, బూర రామకృష్ణ నర్సింహా, తెప్ప శంకర్, రాజు, స్వామి, బొంత రమేష్, బాబు, సాంబయ్య, రహీమ్, సాబిత్‌పాషా, ప్రశాంత్, రాజబాబు, మణికంఠ రాజు, సురేందర్‌లు పాల్గొన్నారు. మండలంలోని రేబల్లె, తిమ్మంపేట, అడవిరంగాపురం గ్రామాల్లో బుధవారం ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుసంబ బాబురావు, సింగతి మల్లికార్జున్, నాగెల్లి కొమురయ్య, బత్తిని కుమారస్వామి, సాంబయ్య, ఎల్లబోయిన రాజు, మహ్మద్, రాజసాహెబ్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గిర్నిబావిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, పుచ్చకాయల కృష్ణారెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, బోల్ల సాంబయ్య, అక్కపెల్లి సుధాకర్, కోడెం రమేష్, తాళ్లపల్లి రవి, కల్వాల సుధీర్, కనుకమల్లు, లింగారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని తిమ్మంపేట, గ్రామంలో సిపిఐఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూమ అశోక్, కుమార్, నల్లగొండ రాజ్‌కుమార్, మోడెం శ్రీలత, కదారి నగేష్, శ్రీరాముల ప్రశాంత్, కడారి సురేష్, గట్టు మొగిళి, కొలువలు స్వామి, తదితరులు పాల్గొన్నారు. కాగా లక్ష్మీపురం గ్రామంలో మేడే దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మామునూరి సుమన్, బొమ్మగాని లక్ష్మణ్, పురుషోత్తం రవి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మేడే కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని పార్టీలు, అన్ని సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. తాపి మేస్త్రీ సంఘం రైతు కూలీ సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ప్రపంచ కార్మికులు ఏకమై వారి హక్కుల సాధన కోసం ఏర్పాటు చేసుకున్న శుభదినం మేడే అని పనికి తగ్గ వేతనం కార్మిక కర్షకుల విముక్తి కోసం పోరాడి హక్కులను సాధించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల అధ్యక్ష కార్యదర్శులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

అంతర్జాతీయ మేడే వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ మేరకు తాపివర్కర్స్ సంఘం మండల అధ్యక్షుడు బండి ఉపేందర్ సిఐటియు అధ్యక్షులు అల్లాడి వెంకటనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు తిప్ప రమేష్, బండి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఎగురవేశారు. అలాగే ఎంసిపిఐయు ఆధ్వర్యంలో మండల కార్యదర్శి జన్ను రమేష్, జెండా ఎగురవేయగా ఇందులో ముద్రి శ్రీను, సాంబయ్య, అచ్యానాయక్ పాల్గొన్నారు. అలాగే సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పరికి మధూకర్, పోగుల అశోక్, ఎండి.యాకుబ్, గర్నెపల్లి రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా చెన్నారావుపేటలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల జెండాను ఆవిష్కరించారు. ఇందులో సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, సహాయ కార్యదర్శి నర్సింహా, సమ్మయ్య, నర్సయ్య, కృష్ణయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,**
**దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నర్సంపేటలో బిజెపి ఇంటింటి ప్రచారం

*నర్సంపేట, మే 1, ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బుధవారం 153వ బూత్ అధ్యక్షులు రమేష్ పాండ్య ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని మల్లంపెల్లి రోడ్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, సీనియర్ నాయకులు చిన్న రవీందర్ సింగ్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కనుక గణేష్, నితీష్ పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భాగంగా బాల్నే జగన్ మాట్లాడుతూ ప్రపంచ దేశ అధ్యక్షులతో గౌరవింపబడుతున్న గొప్ప నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోడీ. అవినీతి రహిత దేశం కావాలని, కుటుంబ పాలన ఉండద్దని తన చనిపోతే కర్మకాండలు ఎలాంటి అర్భటాలు లేకుండా చేసిన గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ, మన కోసం 18 గంటలకు పనిచేస్తున్నాడు. ఈ 10 సంవత్సరాలలో ఏ రోజు సెలవు తీసుకోకుండా ఈ దేశం కోసం పని చేస్తున్నాడని అన్నారు. ప్రజలు కూడా శ్రమ అనుకోకుండా మే 13రోజున ఒక పండుగ వాతావరణంలో ఓట్లు వేయాలని ప్రజలను కోరారు.

## బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

*నెక్కొండ, మే 1, ప్రభాతవార్త*



మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన మాల కుటుంబాలకు చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో కరునాకర్, జమాండ్ల రంజిత్, మాజీ వార్డు మెంబర్ పొనుకంటి ఏసు, నాకెళ్లి ఉప్పలయ్య, కారు పరుశురాములు, నాగెల్లి నరసింహస్వామి, ముద్దు కొమ్మాలు, బత్తుల కనకమ్మ, అన్నకుమారస్వామి, కుండె ఐలయ్య, పెంతల యాకయ్య, అందె మహేందర్, శ్రీను, పల్లకొండ రాములు, చీక కుమారస్వామి, రుద్ర దుర్గయ్య, వీరితో పాటు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆలయ శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు, టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ కవి సుబ్బారెడ్డి, రావుల మైపాల్‌రెడ్డి, దీక్షకుంట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేర్గ కుమారస్వామి, నాయకులు పులి నవీన్, రాంబాబు, కొండల్‌రెడ్డి, చీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాచినపల్లి పోలింగ్ కేంద్రం ఆకస్మిక తనిఖీ

*దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త*

పోలింగ్ స్టేషన్‌ల వద్ద మౌళిక వసతులు కల్పించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ రక్షిత్‌రాజ్ అన్నారు. మండలంలోని నాచినపల్లి రేకంపల్లి గ్రామంలో బుధవారం పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్‌ల వద్ద విద్యుత్ నీటి సమస్య ర్యాంపులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు ఐఆర్‌ఎస్ ఉమాకాంత్‌దృపతి, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ కిరణ్‌కుమార్, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, సిఐ రాజగోపాల్, ఎస్ఐ రమేష్, పంచాయతీ కార్యదర్శి ఆనందకుమార్ పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు మంగళవారం ఉద్యోగ విరమణ చేయగా స్థానిక జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జీఎం హబీబ్‌హుస్సేన్ అధ్యక్షత వహించగా ఉద్యోగ విరమణ చేస్తున్న బళ్లారి శ్రీనివాసరావుకు బోకే అందజేసి శాలువా కప్పి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా జీఎం హబీబ్‌హుస్సేన్ మాట్లాడుతూ సింగరేణిలో పలు పదవులను సమర్థవంతంగా పూర్తి చేసి కార్మిక వర్గానికి ఎనలేని సేవచేసిన బళ్లారి



శ్రీనివాసరావును మరచిపోలేరన్నారు. పదవి విరమణ అనంతరం శేష జీవితం ఆనందమయంగా ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, అధికారులు జోతి, వెంకట్రామిరెడ్డి, జిఎల్‌ప్రసాద్, అజ్మీర తుకారాం, రవికుమార్, సురేఖ, డాక్టర్ పద్మజ, ఏఐటియుసి బ్రాంచీ సెక్రటరీ మోటపలుకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,మల్హర్‌రావు,రేగొండ

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో పతావిష్కరణ

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడే దినోత్సవ విశిష్టతను వివరించారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ వేణుగోపాల్‌యాదవ్, బ్రాంచీ కార్యదర్శి బొడ్డు అశోక్, ఫిట్ సెక్రటరీలు పొనగంటి కృష్ణ, గట్టు రాజు, చీర్ల రాజేష్, గుండా వీరస్వామి, బొల్లం కుమారస్వామి, పేరాల వెంకటేష్, లింగయ్య, కనకయ్య, తాండూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి ప్రభుత్వాన్ని ఓడించాలి

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త



మతోన్మాద విధానాలను అవలంబిస్తున్న బీజేపి పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్ కోరారు. పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలో 138వ మేడే ఉత్సవాలను పురస్కరించుకొని పతాకావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడారు. బీజేపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని, కార్మిక హక్కులను కాలస్తున్నటువంటి బీజేపి ప్రభుత్వాన్ని ఓడించాలని కోరారు. ప్రవేట్‌రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని పోరాటం చేస్తుంటే నరేంద్రమోడి ఉన్న రిజర్వేషన్‌లను తీసే ప్రయ త్నం చేస్తున్నారని ఆరోపించారు. మరోసారి మోడీ ప్రభుత్వం వస్తే కార్మిక హక్కులు హరించివేస్తారని అన్నారు. కాలనీ వాసులు, నాయ కులు క్యాతరాజు సతీష్, నేరేళ్ల జోసఫ్, వేములు శ్రీకాంత్, పీక రవి, తిరుపతి, లావణ్య, స్వరూప, రజిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికులంతా ఏకం కావాలి

### ఘనంగా మే డే వేడుకలు

### జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి

టేకుమట్ల, మే 01, ప్రభాతవార్త



మే డే స్ఫూర్తితో అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికులంతా ఏకం కావాలని టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి కార్మిక లోకా నికి పిలుపునిచ్చారు. బుధవారం 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో తాపీ మేస్త్రీల సంఘం టౌన్ అధ్యక్షుడు కట్ల సురేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పిటిసి పులితిరుపతిరెడ్డి, హాజరై టెంకాయ కొట్టారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి బాణాసంచా కాల్చి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇచ్చినప్పుడే కార్మిక చట్టాలు, కార్మిక హక్కులు అమలైనట్లని, ఫ్యాక్టరీల్లో, కర్మాగారాలలో అనేక మంది కార్మికులు వెట్టి చాకిరికి గురవుతున్నారని, గత పది సంవత్సరాలు నుంచి కార్మిక చట్టాలను, కార్మిక హక్కులను భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెట్టుబడిదారి వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్నాయి. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం అనేక కార్మిక సంఘాలు నిరంతరం పోరాటాలు చేయాలని అన్నారు. అనంతరం సీనియర్ తాపీ మేస్త్రీలు కట్ల లక్ష్మయ్య, కమ్మరి మల్లయ్య, బెక్కం మొగిలి పాటు మండల కేంద్రంలోని పారిశుద్ధ్యం కార్మికులను శలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి, ఎంపిటిసి సభ్యులు అది సునిత రఘు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, వర్తక సంఘం అధ్యక్షులడు బొడ్డు సదానందం. కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ళ రామకృష్ణ, ఎంపిటిసి సంగి రవి, తాపీ మేస్త్రీల సంఘం మండల అధ్యక్షుడు రాంరాంచందర్, అధ్యక్షుడు నిమ్మల స్వామి, హమాలీ సంఘం అధ్యక్షుడు మచ్చ రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలు

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త



ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ 138వ మేడే జండాలను భూపాలపల్లి ఏరియాలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లతో పాటు ఇతర కాలనీలలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో జండాలను ఎగురవేశారు. మేడే ఉత్సవాలను పురస్కరించుకొని పలు డిపార్ట్‌మెంట్‌లతో పాటు కాలనీలలో జండాను ఐఎఫ్‌టియు నాయకులు చంద్రగిరి శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదం పెట్టుబడిదారి దేశబైన అమెరికాలోనే ఎర్రబండా పుట్టిందని ఆనాడే కార్మికుల హక్కుల కోసం పని దినాల కోసం విరోచిత పోరాటం చేసి కార్మికుల హక్కులను సాధించిందని అన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థను భుజాలపై మోసేవారే కార్మికులు

### -జిల్లా న్యాయసేవాధికార సంస్థ

### ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మే డే ఉత్సవం




ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నిర్దిష్టమైన పని గంటలు అనేవి ఏమి లేకుండా రాత్రనక, పగలనక, వాన, ఎండా మరియు చలి అనే తేడాలు లేకుండా నిరంతరం దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను భూజాలపై మోసేవారే కార్మికలు అని డిప్యూటి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జంగేడు గ్రామంలో మే డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడిన డిప్యూటి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ కార్మిక చట్టాల యొక్క ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలాగా చూడాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి కార్మికులకు ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా కూడా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కొండముచ్చుల రఘు, జంగా కృష్ణమూర్తి, పొక్కురి రమేష్, కొత్తపల్లి కుమార్, జంగం కుమార్, గూడెపు కార్తీక్, నిమ్మల శంకర్, గూడెపు రాజయ్య, మోర్పురి ఓదెలు, గూడెపు శివరాజ్, తులాల శ్రీనివాస్, దుర్గం కృష్ణస్వామి, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయిల్ ఫామ్ మొక్కల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -జిల్లా ఉద్యానవన శాఖ

### అధికారి సంజీవరావు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో 33.94 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగవుతుందని, ఆయిల్ ఫామ్ మొక్కల పరిరక్షణకు వేసవి కాలంలో రైతులు నీటి యాజమాన్యం పద్దతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు తెలిపారు. బుధవారం టేకుమట్ల మండలం గిద్దె ముత్తారం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించి వేసవిలో తోటల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన



కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ వేసవిలో నీటి ఎద్దడి అనేది తాత్కాలికమే అని, నీటి ఎద్దడి వలన కొత్తగా వచ్చే మొగి ఆకు విచ్చుకోవడానికి కొంచేం అవరోధం మాత్రం తగ్గదని, ప్రతి 15 రోజులకు ఒకసారి కొత్త ఆకు వస్తుందని, కానీ నీటి ఎద్దడి అలాగే ఉంటే మొగి కొత్త ఆకులు విచ్చుకుంటాయని మొక్క కూడా తిరిగి పెరుగుదల ఉంటుందని తెలిపారు. వేసవికాలంలో గంట నుండి రెండు గంటల వ్యవధిలో నీరును జట్స్ కు బదులుగా డ్రిప్పర్స్ ద్వారా నీటి తడులు ఇవ్వరాదన్నారు. వేసవి నుండి ఆయిల్ ఫామ్ మొక్కలను రక్షించుకోవాలంటే మొక్క మొదలు దగ్గర పచ్చి రోట్ట ఎరువును పంటను, జన్ను విత్తనాలను చల్లాలని, తోటల్లో తేమ ఉండేటట్లుగా చర్యలు చేపట్టాలన్నారు. ఆయిల్ ఫామ్ మొక్క మొదట్లో తది ఎక్కువగా ఉండేలాగా ఎండిన ఆకులను, ఎండు మొక్కజొన్న చొప్పను, ఎండు వరిగడ్డిని,తీసేసిన మూగ పుష్పాలను మల్చింగ్ రూపంలో ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు.

# బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం నేరం

**-సీనియర్ సివిల్ జడ్జి సురేష్**

మహబూబాబాద్,మే1,ప్రభాతవార్త

14సంవత్సరాలలోపు పిల్లలను పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం అని అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన మాట్లాడుతూ పిల్లలందరు చదువుకోవాలని వారు పనిలో



కాకుండా పాఠశాలల్లో ఉండాలన్నారు. అలా అయితేనే కార్మిక చట్ట ప్రయోజనాలను కాపాడిన వారం అవుతామన్నారు. అదేవిధంగా ప్రమాదకర పనుల్లో పనిచేసే కార్మికులకు యాజమాన్యం అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ, కోర్టు లైజర్ ఆఫీసర్ సంపత్‌రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, కార్మిక సంఘం అధ్యక్షుడు శంకర్‌మేస్త్రీ, సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

మరిపెడ,మే1,ప్రభాతవార్త



ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం మండలకేంద్రంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ అబ్దుల్ రషీద్ ఏఐటియుసి కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని నిత్యం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎలాంటి రుగ్మతలు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. పనితో పాటు ఆరోగ్యంపై కార్మికులు శ్రద్ధ వహించి నెలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు పానుగోతు రాంలాల్, మారగాని బాలకృష్ణ, నారాయణ, మల్లెపాక యాకయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక రాజ్యం కోసం పోరాడాలి

**-సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

మహబూబాబాద్,మే1,ప్రభాతవార్త



దేశంలో ప్రజలను పట్టిపీడించే దోపిడిదారుల రాజ్యంపై దేశ సంపద సృష్టిస్తున్న కార్మిక రాజ్యం కొరకు పోరాడాలని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి సీతారాం, సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు ఈ దేశ నిర్మాతలని వారి హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు పతనం కాకతప్పదని హెచ్చరించారు. చికాగో పట్టణంలో కార్మికులు 8గంటల పని కొరకు పోరాడి వేలమంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజే మేడే ను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పని దినాలను 12గంటలకు పెంచడం, కార్మిక చట్టాలను రద్దుచేస్తూ లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మికులను అణిచివేసే కుట్రకు పాల్పడుతుందన్నారు. దేశంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, చట్టాలను, హక్కులను మార్చివేస్తుందని అన్నారు. త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. మేడే సందర్భంగా సిపియం, సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో 60సెంటర్లలో అరుణ పతాకాలు ఎగురవేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, కుంట ఉపేందర్, గాడిపల్లి ప్రమీల, సమ్మెట రాజమౌళి, చిపిరి యాకయ్య, అల్లి శ్రీనివాస్, వెంకన్న, యమగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతే విజయాలకు సోపానాలు

గార్ల, మే1 (ప్రభాతవార్త):



ప్రపంచ కార్మికుల ధినోత్సవం మేడేను స్ఫూర్తిగా తీసుకొని కార్మికులు ఐక్యంగా పోరాడిననాడే విజయాలకు సోపానాలు అని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ కార్మకధినోత్సవం 138వ మేడే సందర్భంగా బుధవారం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న జెండాను ఆవిష్కరించగా శ్రీనివాస్ మాట్లాడుతు కార్మికుల చెమట. నెత్తుటితో కూడిన అదనపు విలువలను కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తుతున్న పెట్టుబడిదారుల దోపిడిపై, వేతనబానిసత్వంపై 1886 మేనెలలో ఉద్యమించిన కార్మికుల పోరాట విజయమే మేడే అన్నారు. దేశంలో కార్మకుల చట్టాలను కాలరాస్తు వ్యతిరేకంగా అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాలను ఎదురిస్తు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఐక్యంగా పోరాడి తగిన గుణపాటం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లానాయకులు సారిక శ్రీనివాస్, మహిళా సమాఖ్యజిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, నాయకులు రాగంరమేష్, కలింగరెడ్డి, కాంతమ్మ, జనార్ధన్, వెంకటనర్సమ్మ, కోటేశ్వరి, వీర్న, సత్యం, స్వామి, రమేష్, బిచ్యా, శ్రీను, తదితరులున్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొడదాం

గార్ల, మే1 (ప్రభాతవార్త):



కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మేడే పోరాట స్ఫూర్తితో ఐక్యంగా తిప్పికొడదామని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక శక్తిని వెలుగెత్తి చాటిన మేడేను మండలంలోని సిఐటియు, సిపిఎం, కార్మిక సంఘాలు ప్రపంచ కార్మిక ధినోత్సవం మేడే ఉత్సవాలను బుధవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో పార్టీ జెండాను గుండా వెంకటరెడ్డి, రైల్వేస్టేషన్ సమీపంలో అలవాల సత్యవతి, పంచాయితీ కార్యాలయం సమీపంలో పిడమర్తిదాసు, సుందరయ్యస్థూపంవద్ద కందునూరి ఈశ్వరలింగం తదితర ప్రదేశాలు, వాడవాడలా పార్టీ జెండాలను ఆవిష్కరించి వందనం సమర్పించి పురవీధులా గండా భారిర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు కార్మికుల హక్కుల పోరాటాలలో అసువులబాసిన ఎందరో అమరులు పోరాట స్ఫూర్తిని నింపుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా, ఉద్యోగ భద్రత, ప్రవేటీకరణను వ్యతిరేకిస్తు, పెరిగిపోతున్న పెట్రోల్, డిజిల్, వంటగ్యాస్, నిత్యవసర ధరల పెరుగుదలను వ్యతిరేకిస్తు ఐక్యంగా పోరాడాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమాలలో సిపిఎం, సిఐటియు, అనుబంధ కార్మిక సంఘాల నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, ఉపేందర్‌రెడ్డి, చింత ఎల్లయ్య, వీరస్వామి, అలవాల రామకృష్ణ, బాజి, లోకేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సత్యం, బాబు, కైబాబు, మోహన్, కె.రామకృష్ణ, అప్పిరెడ్డి, కొండయ్య, అశోక్, ఎల్లయ్య, మల్లయ్య, నాగేశ్వరావు, దాసు, దస్తగిరి, కోటయ్య, సర్వర్, ఉమా మహేశ్వరావు, రమాదేవి, నాగమణి, మౌలానా, యాదగిరి, భిక్షం, జడశ్రీను, రామ, కార్మికులు, పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ జన్మదిన వేడుకలు

గార్ల, మే1 (ప్రభాతవార్త):

ఇల్లందు మాజి శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ జన్మదిన వేడుకలు మండలంలోని వివిధ గ్రామాలు, మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన ంగా నిర్వహించారు. మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియనాయక్ జన్మదిన కేక్ కట్‌చేసి సీట్లు పంచిపెట్టారు, మండల పరిధి చిన్నకిష్టాపురం పంచాయితీలో పార్టీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గంగావత్ అశోక్ ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.



## కార్మికులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

మరిపెడ,మే1,ప్రభాతవార్త



కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని కార్మిక పక్షపాతి, మాజీ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పానుగోతు రాంలాల్ అన్నారు. బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 138వ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 30ఏళ్ళుగా కార్మికులకు ఏ కష్టం వచ్చినా నేను వారికి అండగా ఉన్న విషయం తెలుసన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల రాజకీయంగా విభేదాలు ఉన్నా మేడే రోజు ప్రపంచ వ్యాప్తంగా కార్మిక జెండాను సలాం చేయాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభాతో పాటు సంఘాలు కూడా నూతనంగా ఆవిర్భవిస్తున్నాయని కార్మిక సమస్య పరిష్కారం కోసం కొట్లాడేది, పోరాడేది ఎర్రజెండా ఒకటే అని గుర్తుచేశారు. ఇటీవల కాలంలో కార్మికుల మధ్య కొంత విభేదాలకు దారితీస్తున్నట్లు తెలిసిందని దాని వల్ల కార్మికులకే నష్టం జరుగుతుందని గుర్తుచేశారు. కార్మిక సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యంగా ఉండి పోరాడి సాధించుకోవడమే ఏకైక మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుండి వీరన్న, బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్య, వీరస్వామి, నందిపాటి వెంకన్న, కామిండ్ల వెంకన్న, సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో కార్మిక హక్కులకై పోరాడుదాం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే1,ప్రభాతవార్త



అమర వీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకుల హక్కులకై ప్రతి ఒక్కరు పోరాడాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పర్వత కోటేష్, హెచ్.లింగన్నలు పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూసెంటర్‌లో ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చికాగో కార్మికుల పోరాట ఫలితంగా కార్మిక హక్కులను సాధించుకున్నామని మతతత్వ బిజెపి పార్టీ కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను అమలువేసి కార్మికులకు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సైతం మార్చే ప్రమాధం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి జబ్బార్, తెలబోయిన లక్ష్మయ్య, ఎస్.కె బాబన్న, కృష్ణ, సామ పాపయ్య, యాకన్న, కవిత, వేణు, ఏకాంబరం, శ్రీను, కల్పన, అనిత, వెంకటమ్మ, హుస్సేన్, సురేష్, రాజు, శంకర్, రామ్మూర్తి, ఉప్పలయ్య, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




తొర్రూరు,మే 01,ప్రభాతవార్త,

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తొర్రూరు డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ఘనంగా మే డే ఉత్సవాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు బంధు నారాయణ సభకావిష్కరణ చేశారు.అనంతరం టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ బానిసత్వం, వెట్టి చాకిరి, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలకు విజయసంకేతంగా జరుపుకునే మే దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని అన ఆనరు.కార్మికుల పట్ల భారంగా ఉన్న 16 నుండి 8గంటల పని సమయానికి వ్యతిరేకంగా చికాగో నగరంలో పోరాటం చేసి వారి హక్కులను సాధించుకున్న విజయానికి గుర్తుగా జరుపుకేనే మేడేను సూఫర ఇతగా తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ నాయకులు జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి తొర్రూరు, పెద్దవంగార, దంతలపల్లి, నెల్లికుదుర్, నరసింహుల పేట బాధ్యులు యాకూబ్, శేఖర్, చైతన్య, రంజిత్ నరసింహ స్వామి, లక్ష్మయ్య, రాయలు, అజయ్, రమేష్, చిరంజీవి, లిగరాజు, వరకుమార్,కొమ్మనబోయిన వెంకన్న పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని గద్దె దించండి....

**సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్....**

**సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు....**

తొర్రూరు, మే 01, ప్రభాతవార్త:

కార్మికుల హక్కులను కాలరాశి కార్మికుల జీవితాలను చిందరం చేసిన బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ కార్మికులకు పిలుపునిచ్చారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా తొర్రూరు మండల కేంద్రం, తొర్రూరు మున్సిపాలిటీ నుండి కూరగాయల మార్కెట్ మీదుగా, బస్టాండ్ సెంటర్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి, పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు.అనంతరం సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, కార్మిక వర్గం యజమాన్యం పై విజయం సాధించినటువంటి రోజు, కార్మిక హక్కుల్ని కాపాడుకోవడం కోసం పని గంటల భారం తగ్గిస్తూ శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని శ్రమను దోచుకునే దోపిడి వర్గాన్ని మెడలు వంచి సాధించుకున్నటువంటి హక్కుల్ని కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం ఐక్యతగా ఉండాలని ప్రజా సమస్యలు కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మిక వర్గం మొత్తం ఉద్యమాల్లోకి వచ్చి పోరాడాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా అనునిత్యం




కార్మికులు పేదల పక్షాన పోరాడుతుందని రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు తొర్రూరు మండల కన్వీనర్ జమ్ముల శ్రీను, కొమ్మనబోయిన యాకయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ముదేవేందర్, సోమిరెడ్డి, సాంబయ్య, స్వామి, గజ్జి రాముర్తి, డోనక దర్గయ్య, వెంకటరెడ్డి, సారయ్య, పెయింటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి సైదులు, ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనిల్, నజీఆర్, ఆర్.ఎం.పి మండల అధ్యక్షులు హనుమంతు, విశ్వనాథం, సిపిఎం సిఐటియు అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు జితేందర్ రెడ్డి, రాము, వెంకట్ రెడ్డి, నిమ్మల సోమయ్య పొడగంటి శేఖర్, వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవం




నెల్లికుదురు,మే 1, ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మేడే(కార్మిక దినోత్సవం)ను నిర్వహించుకుని, జెండాలను ఎగురవేశారు. మండలంలోని ఆలేరు గ్రామంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో మేడేను పురస్కరించుకుని ఎర్రజెండాలను ఎగురవేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గత 138సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగోలో కార్మిక వర్గం తెగించి 'పోరాడితే పోయేదిమిలేదు, బానిస సంకెళ్ళుతప్ప' అనే నినాదంతో సమ్మెకు పిలుపునిస్తే పాలకవర్గాలు ఎలాంటి హెచ్చరికలు లేకుండా సైనిక బలగాలతో కాల్పులు జరిపి చాలమంది కార్మికులను చంపారన్నారు.అరక్తం నుండి పుట్టిందే ఎర్రజెండా అన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు, నర్సింహులపేట, చిన్నగూడురు సంయుక్త మండలాల సంయుక్త కార్యదర్శి ఇరుగు అనీల్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పీర్ల వెంకన్న, ముత్తయ్య, వీరమ్మ, నర్సక్క, అరుణ, రామనర్సమ్మ, ముత్తమ్ములు పాల్గొనగా, మండలంలోని మెచరాజుపల్లిలో జరిగిన మేడే కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముంజంపల్లి వీరన్న ఆధ్వర్యంలో బంజర గ్రామంలో కామ్రేడ్ ఇరుగు అనీల్ ఆధ్వర్యం మేడే కార్యక్రమాలను ఐఎఫ్‌టియు నేతృత్వంలో నిర్వహించారు.

**సిపిఐఎంఎల్ న్యూడెమెక్రసీ ఆధ్వర్యంలో...**

138వ మేడే పురస్కరించుకుని మండలంలోని రామన్నగూడెం రైతు సొసైటి మార్కెట్‌లో సిపిఐఎంఎల్ న్యూడెమెక్రసీ ఆధ్వర్యంలో ఎర్రజెండాను తన చేతుల మీదుగా ఎగురవేసి మేడేను నిర్వహించినటు జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ రైతు కూలీసంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి జాటోతు బిక్షపతి, హమాలీ నాయకులు గాండ్ల సుధాకర్, ఆకుతోట రాజు, దేవమ్మ, నడిగడ్డ పద్మ, సురేష్, బిపిన్ కుమార్, రమేష్ కుమార్, రఘు, బాదల్, రాములు పాల్గొన్నారు.

**దంతాలపల్లిలో...**

దంతాలపల్లి : కార్మికరంగ సంఘటిత హక్కులకోసం ఉద్యమించాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు.బుధవారం మేడే ఉత్సవాలను కురవి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి పతాకాన్ని కరుణం రాజన్న, బొల్లం ఉప్పలయ్య, నాగరాజు, నర్సయ్యలు ఆయా సెంటర్లలో ఆవిష్కరించారు.సిపిఐ ఏఐటియుసీ నాయకులు బుర్ర సమ్మయ్య, వెంకన్న, నాగేశ్వర్‌రావు, మహేష్, గురువయ్య, యాకయ్య, సుజాత పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో...**

నర్సింహులపేట : కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకుని మండలంలోని రామన్నగూడెం, కొమ్ములవంచ, పడమటిగూడెం, పెద్దనాగారం, వంతడుపల గ్రామాల్లో కార్మిక జెండాను బుధవారం ఘనంగా ఎగురవేశారు.మండల కేంద్రంలో హమాలీ సిఐటియు, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తానుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి వేడుకను నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొన్నం నర్సయ్య, ఎండి ఉస్మాన్, మల్లేషం, గంగయ్య, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మృతురాలుకు ఘననివాళ్ళు




నెల్లికుదురు, మే 1, ప్రభాతవార్త

మహా..బాద్ జిల్లా జేపీసీ చైర్మెన్ దోలి సత్యనారాయణ తల్లి దోలి ఎల్లమ్మ ఇటీవల ఆకాల మృతిచెందారు.కాగ బుధవారం 5వ రోజు కార్యక్రమాలను పురస్కరించుకుని నెల్లికుదురు మండల మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లులతోపాటు కత్తి వెంకటస్వామి, ఓబిసి జాతీయ కోఆర్డినేటర్, జిల్లా ఓబిసి చైర్మెన్ మేఖల వీరన్నలు మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించారు.

## కొమ్ములవంచలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం



నర్సింహులపేట, మే 1, ప్రభాతవార్త

మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో జిల్లా కలెక్టర్, డిఎస్టీవో ఆదేశాల మేరకు కబడ్డీ వేసవి క్రీడా శిక్షణ శిబిరంను నేడు తమ చేతుల మీదుగా ప్రారంభించామని, ఈ శిక్షణా కార్యక్రమం మే 31వరకు కొనసాగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు జానకిరామ్, వరప్రసాద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీకి ఒక్క అవకాశం ఇవ్వండి : ఎమ్మెల్యే



ఇనుగుర్తి, మే 1, ప్రభాతవార్త:

భారతదేశ ప్రధానిగా యువనేత రాహుల్‌గాంధీకి ఒక్క అవకాశం కల్పించాలని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయాలంటే మహా..బాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బలరాం నాయక్‌ను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఈ మేరకు మండలంలోని లాలుతండా ప్రజలు ఉపాధిహామీ పనులు నిర్వహిస్తుండగా వారితో ప్రభుత్వం సఃక్షేమ పథకాలను వివరిస్తూ కాసేపు ముచ్చటిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మండల మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత, జిల్లా నాయకులు అశోక్‌గౌడ్, బాబురావు, చిన్నాల కట్టయ్య, ఎంపిటీసి రజినికుమార్, కదిరే జగన్, పిఏసిఎస్ డైరెక్టర్ మహేందర్‌రెడ్డి, వల్లాల మురళి, శివాజీ, ఎండి ఖాన్, వివిద గ్రామపార్టీల అధ్యక్షులు సురేష్, వీరన్ననాయక్, బైరు శ్రీనివాస్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పీడిత ప్రజలను ఐక్యం చేసింది మేడే

కొత్తగూడ మే 01 ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా కష్టజీవులైన పేదలు ఐక్యం కావడానికి 138 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో ఐదుగురు కార్మికుల ప్రాణత్యాగాలతో మే డే సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో భవన నిర్మాణ సంఘం నాయకులు జెండా ఎగురవేశారు. గంగారం లో ...

సిపిఐ(ఎంఎల్)న్యూస్ లైన్ గంగారం,కొత్తగూడ మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు.మండల కేంద్రం,కోడిశలమిట్ట గ్రామంలో మే డే



జెండాను ఎగురవేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు పేదలు తరతరాలుగా కాపాడుకో వస్తున్న ఖనిజ అటవి సంపదను మోడి సర్కార్ అదాని,అంబాని లాంటి కార్పోరేట్ కంపెనీలకు అప్పచెప్పుతుందని అన్నారు.వీరికి వెతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను విమర్శించట మే పనిగా పెట్టుకుని ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బత్తుల గణేష్,తమ్మిశెట్టి ప్రసాద్,శ్రీను.నరేందర్,హనుమంతారావు, భద్రయ్య, యాకయ్య,దిడ్డి రవి ,బోగ ురామయి ్య,సతీ ష్,స ురేష్, వెం క న్న ,అ శో క్,వీరస్వామి,నారాయణ,సారయ్య,సంతోష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ జోన్ లో తాడిచర్ల

### -రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు

### -కర్ఫ్యూను తలపిస్తున్న రోడ్లు

మల్హర్‌రావు, మే 1, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచెర్లలో బుధవారం 45.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడంతో రెడ్ జోన్ లోకి చేరుకుంది. తాడిచర్ల తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో భానుడు తన ప్రతాపాన్ని చూపించాడు. తాడిచర్లలో ఉదయం 8 గంటల నుండే భగభగలు మొదలవుతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదవడంతో జనాలు ఉక్కిరి బిక్కిరై ఇండ్లకు కూలర్లకు పరిమితం అవుతున్నారు. సాయంత్రం 6 దాటిన ఎండ తీవ్రత తగ్గకపోవడంతో రోడ్లు ప్రధాన సెంటర్లు కర్ఫ్యూ వాతావరణం తలపిస్తున్నాయి. మండల కేంద్రంలో ఉపరితల బొగ్గు గనులు నిర్వహణలో ఉండడం ఉష్ణోగ్రత రికార్డు స్థాయిలో నమోదవడానికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఆయిల్ ఫామ్ తోట దగ్ధం

రేగొండ, మే 1, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఆయిల్‌ఫామ్ తోట దగ్ధమైన సంఘటన మండలంలోని రేపాకపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన మెరుగు శేఖర్ రేపాక శివారులో తనకున్న రెండు ఎకరాల భూమిలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న ఆయిల్‌ఫామ్ తోట కాపు దశకు చేరుకుంది. కాగా మంగళవారం రాత్రి పక్కనే ఉన్న ఓ రైతు తన చేనులో చెత్త తగలబెట్టగా అయిల్ ఫామ్ తోట కాలిపోయిందని రైతు శేఖర్ ఆరోపించారు. డ్రిప్పు పైపులు మొత్తం కాలిపోయామని తెలిపారు. సుమారు రెండు లక్షల పంట నష్టం వాటిల్లిందని, 50 వేల రూపాయల పైపులు కాలిపోయాయని అన్నారు. గెలలు వేసి పంట చేతికందే దశలో కాలిపోయిందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని గ్రామ రైతులు కోరారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మొక్కజొన్న దగ్ధం

రేగొండ, మే 1, ప్రభాతవార్త



ప్రమాదవ శాత్తు నిప్పంట ుకొని మొక్కజోన్న చేను దగ్ధమైన సంఘటన మండల ంలోని జగ్గయ్యపేట గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కావడి కుమార్, గుజ్జుల శ్రీనివాస్ అనే రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మొక్కజొన్న చేనుకు నిప్పంటించారని చేను పూర్తిగా దగ్ధమైందని రైతుకు రెండు లక్షల రూపాయల పంట నష్టం వాటిలిందని అన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పాతపెల్లి సంతోష్, అమ్ముల రాజయ్య, మటిక సంతోష్ లు కాలిపోయిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చారు. పోలీసులు ఫిర్యాదు చేస్తామని పంట దగ్ధం చేసిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని గ్రామ రైతులు కోరారు.

## స్వామివారిని దర్శించుకున్న ఎలక్షన్ అధికారి

కాళేశ్వరం, మే 1, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని బుధవారం రోజున పెద్దపల్లి ఎలక్షన్ అబ్జర్వర్ రవిష్ గుప్తా దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆలయంలో కుంకుమర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి శేష వస్త్రాములతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, మహాదేవపూర్ సీఐ రాజేశ్వరరావు, ఎస్సై భవాని సేన్ ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.




## గూడూరులో మేడే వేడుకలు

గూడూరు, మే 1, ప్రభాతవార్త




ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గూడూరు మండలంలో వివిధ సంస్థల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి అరుణ పతాకాలను ఎగురవేసారు. మేడే వర్థిల్లాలి అంటూ నినదించారు. గూడూరు మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు మండలంలోని మచ్చర్ల, సీతానాగారం, ఏపూరు గ్రామాలలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా సిఐటియు, తాపి మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో కూడా గూడూరులో వేరువేరుగా మేడే వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. మండలంలోని సీతానాగారం గ్రామంలో అక్కడి హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిపి జెండావిష్కరణ చేసారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధి గొట్టం చినకుమారస్వామి, హమాలీలు పాల్గొన్నారు.

## వైన్‌షాప్‌లో చోరీ

గూడూరు, మే 1, ప్రభాతవార్త



మండలంలోని గుండెంగ గ్రామంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వర వైన్స్ దుకాణంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. దుకాణం నిర్వహిస్తున్న గదికి ఒకవైపు గోడకు రంద్రం పెట్టి లోనికి ప్రవేశించిన దొంగలు ఒక డివిఆర్‌ను, కొంత నగదు, మద్యం సీసాలను ఎత్తుకెళ్లారు. దుకాణం నిర్వాహకులు ఫిర్యాదు మేరకు పోలీసులు చోరీ సంఘటనపై విచారణ చేపట్టారు. గూడూరు సిఐ బాబురావు, ఎస్ఐ నగేష్‌లు చోరీ జరిగిన దుకాణాన్ని పరిశీలించారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. చోరీకి పాల్పడిన దొంగలు ఒక డివిఆర్‌ను, రూ.43800ల విలువ గల మద్యం సిసాలను, రూ.16120లు నగదును దొంగిలించినట్లు గుర్తించామని, దుకాణం ఉద్యోగి చంద్రమోహన్ ఫిర్యాదు మేరకు చోరీ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ, ఎస్ఐలు తెలిపారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతం పలిమెలలో ఎస్పీ పర్యటన

**-నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపు**

**-మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాల సందర్శన**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును తప్పక ఉపయోగించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. బుధవారం ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర సరిహద్దు కలిగిన, మావోయిస్టు ప్రభావిత మరియు గోదావరి పరివాహక ప్రాంతమైన పలిమెల మండలం లోని సర్వాయిపేట, దమ్మూరు, మూకునూరు పోలింగ్ కేంద్రాలను ఎస్పి సందర్శించారు. ఈ నెల 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పి తెలిపారు. అటవీ గ్రామాల ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినయో గించు కేనేందుకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామని, 100 శాతం పోలింగ్ అయ్యేలా ప్రజలు సహకరించాలని ఎస్పి కిరణ్ ఖరే కోరారు. అంతకుముందు పలిమెల పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు మాజీ మావోయిస్టు, గుత్తి కొయ ప్రజలతో సమావేశమయిన ఎస్పి



గారు మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వోద్దని అన్నారు. వన్యప్రాణుల కోసం కొందరు కరెంటు తీగలను అమర్చుతున్నారని, వన్య ప్రాణుల కోసం కొందరు కరెంటు తీగలను అమర్చుతున్నారని, వన్య ప్రాణులను చంపడం నేరమని తెలిపారు. గుడుంబా వల్ల జీవితాలు నాశనం అవు తున్నాయని, గుడుంబా తయారీ దారులు, మానుకోకపోతే కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్పి గారు హెచ్చరించారు. అనంతరం మండల యువత కోసం నిర్వహించిన వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. అటవీ గ్రామాల యువత అన్ని రంగాల్లో రాణించాలని, విద్య, క్రీడలు, ఉద్యోగాలు సాధించాలని అన్నారు. మావో ప్రభావిత ప్రాంతాల యువత పోటీ పరీక్షల్లో రాణించేందుకు, పుస్తకాలతో పాటు శిక్షణ ఇప్పించనున్నట్లు, ఎస్పి తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, చదువు, ఉపాధిపై శ్రద్ద వహించాలని అన్నారు. అలాగే మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి, ప్రశాంత జీవితం గడపాలని, ప్రభుత్వపరంగా వారికి రావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, ఎస్పి గారు హామీ ఇచ్చారు. గుత్తి కోయలకు పోలీసు శాఖ అండగా ఉంటుందని, మావోయిస్ట్ లకు ఆశ్రయం కల్పించి, సహకరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి మహాదేవపూర్ సిఐ రాజేశ్వరరావు, పలిమెల ఎస్సై తమాషా రెడ్డి, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి

అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందుతున్న ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసు కోవాలని, తొలిసారి శిక్షణ పొందుతున్న ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందే హాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, తొలిసారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగా పరిశీలిస్తూ అనుమానాలను నివృత్తి చేసుకుంటూ నేర్చుకోవాలని, ఎన్నిక నిర్వహనలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వి.వి.ప్యాట్‌ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, దీని కొరకు మధ్యాహ్నం సెషన్‌లో ప్రాక్టికల్‌గా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వి.వి.ప్యాట్‌ల అమరిక నిర్వ హిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా విధి నిర్వహిణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేస్తామని, శిక్షణ పొందు అధికారులు అట్టి ఓటు వినియో గానికి వీలుగా ఇక్కడే ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు





చేసి సిసి కెమెరాలు అమర్చడం జరుగుతుందని అన్నారు. ఆయా రాజకీయ పార్టీల, పోలింగ్ ఎజెంట్‌లు కూడా ఇక్కడ అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. నర్సంపేట అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన పిఓ, ఏపిఓలకు బిట్స్ కళాశాలలో, వర్ధన్నపేట అసెంబ్లీ నాయోజక వర్గానికి చెందిన పిఓఏపిఓలకు బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో శిఓన అందజేస్తున్నామని డిఈఓ తెలిపారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ జిడబ్ల్యూఎంసీ కమీషనర్ మాట్లాడుతూ...శిక్షణ పొందు అధికారులకు చాలెంజ్ ఓటు టెండర్ ఓటు టెస్ ఓటు పై ప్రత్యేక దృష్టి సారించాలని, మాక్ పోల్ నిర్వహణ తీరుపై అవగాహన కలిగి ఉండాలని, సిబ్బంది 12(ఎ) ఫారంను హెల్ప్ డెస్క్‌లో అందజేయాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఉదయం 300, సాయంత్రం 300 మంది పి.ఓలు, ఏ.పి.ఓ.లు శిక్షణ పొందినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బాలకృష్ణ తహశీల్దార్ నాగేశ్వరరావు డిఎల్ ఎంటిలు కృష్ణారెడ్డి, కల్పన, ఏఎల్ఎంటిలు సందీప్ కుమార్, కనకయ్య నాగరాజు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు అధికారులు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జిల్లా జిల్లాల ఎన్నికల అధికారులకు ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ దాఖలు చేసిన వారిలో అభ్యర్థుల ఫైనలైజేషన్, గుర్తుల కేటాయింపు, ఈవియం, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల వెబ్‌క్యాస్టింగ్, ఎలక్ట్రోరల్ సమాచారం, ర్యాండమైజేషన్, కమిషనింగ్, సీవిజిల్ క్లంపైంట్స్, సువిధ ధరఖాస్తుల అనుమతులు, ఎన్నికలకు నియమించిన సిబ్బంది వివరాలు, ఎక్స పెండేచర్ వివరాలు, రూట్ వివరాలు, ఫారం 12డి ఓటర్ల తుది జాబితా వంటి వివిధ అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు ఎన్నికల అధికారులు లెనిన్‌వత్స వ్‌టోప్పో, దేవిదన, ఎంసిసి నోడల్ అధికారి నర్మద, ఎక్స్పెండేచర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి జీనుగు మరియన్న, మ్యాన్ పవర్ నోడల్ అధికారి సుబ్బారావు, సంక్షేమ నోడల్ అధికారి నాగవాణి, డిడబ్ల్యూఓ వరలక్ష్మి, అడిషనల్ డిఆర్‌డిఏ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్‌కుమార్ పాల్గొన్నారు.



# 5కె రన్‌లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ఐ ఓట్ ఫర్ షూర్ ( నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అనే థీమ్‌తో మే 3వ తేదిన నిర్వ హించ నున్న 5కె రన్ కు అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. 3వ తేదిన నిర్వహించనున్న 5కె రన్ పై బుధవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటు యొక్క ప్రాధాన్యత, ఓటు హకు వినియోగంపై అవగాహన కల్పన కొరకు నియోజకవర్గ పరిధిలోప 5కె రన్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మే 3వ తేది శుక్రవారం ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ వరకు 5కె రన్ నిర్వహించడం జరుగుతుందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు అధికసంఖ్యలో ఉదయం 5.45 గంటలకు అందరూ క్రీడా ప్రాంగణానికి చేరుకొని దిగ్విజయం చేయాలని ఆయన సూచించారు.

# పసలేని కేసిఆర్ ప్రసంగం

**-12.41నిమిషాల్లోనే ముగిసిన ప్రసంగం**

**-ఊసురుమన్న ప్రజలు**

మహబూబాబాద్,మే1,ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రోడ్‌షోలో భాగంగా బుధవారం సాయంత్రం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక ఇంది రాగాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ సాయంత్రం 6గం టలకు ప్రారంభం కావాల్సిన రోడ్‌షో గంట ఆలస్యంగా రాత్రి 7గంటలకు ప్రారంభమైంది. దింతో నిరుత్సాహ పడిన ప్రజలు తన ప్రసంగాన్ని 12.41 నిమిషాలు అంతంత మాత్రంగానే మాట్లాడడంతో రోడ్‌షోకు వచ్చిన కార్య కర్తలు, అభిమానులు నిరుత్సాహపడ్డారు. కేసిఆర్ ప్రసంగంలో పసలేని విధంగా ఉందని వచ్చిన నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహపడ్డట్లు చర్చించు కుంటున్నారు. ఉదయం నుండే అంగుహార్బాటాలతో వచ్చిన నాయ కులు, కార్యకర్తలు సాయంత్రం ఆలస్యంగా కార్నర్ మీటింగ్ ప్రారంభం కావడం, మాజీ ముఖ్యమంత్రి కొద్దిసేపు మాత్రమే మాట్లాడి వెళ్లిపోవడంతో వచ్చిన వారందరు నిరుత్సాహంతో వెనుతిరిగారు.

## దోపిడి అంతం కావాలంటే

# వ్యవస్థ మారాలి

మొదటి పేజీ తరువాయి

కార్మికులు మే డే సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ శ్రమ లేకుండా మానవుడు లేదని, శ్రమ లేకుండా సంపద లేదని, శ్రమ లేకుండా మానవ జీవితమే లేదని అన్నారు. ఒక మనిషి శ్రమను మరొక మనిషి దోచుకుంటున్నందున తిరుగుబాటు మొదలవుతుందని అన్నారు. దోపిడి వ్యవస్థ అంతం కావాలంటే ఈ వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదని ఆమె తెలిపారు. దోపిడి రహిత సమాజం కోసం ఎర్ర జెండాను ఎత్తిన అమరవీరులకు ప్రతి ఒక్కరు జోహార్లు అర్పించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికులారా ఐక్యం కావాలని, పోరాడితే పోయేది ఏమి లేదని బానిస సంకెళ్ల తప్పా అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జంపాల రవీందర్, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త



మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలని ఎంపిడివో డా.అరుందతి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో బుదవారం వన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వన సేవకులు మొక్కలను చావకుండా ఊసుకోవాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. మొక్కలను అధికంగా నాటితే వర్షాలు బాగా కురిసి సమృద్ధిగా చెరువులు నిండి రైతుల పంటలు బాగా పండుతాయన్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలు అందేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మే 1, ప్రభాతవార్త



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నాగపురి శంకర్ కుమారుడు నాగపురి రవికిరణ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిపట్ల ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు రావుల మహిపాల్‌రెడ్డి, ఎన్ఎస్ఐ(డబ్ల్యూ) జిల్లా అధ్యక్షుడు బోడ శ్రీకాంత్‌నాయక్, గోల్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు మహేందర్, గ్రామ నాయకులు అప్పం శ్రీను, దాసరి దేవేందర్, నరసింహారెడ్డి, బట్టు రాజు, దద్దు కుమారస్వామి, దాసరి స్వామి, అమరేష్, నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలి

### -బీఎన్‌కెఎస్ ప్రధాన కార్యదర్శి అశోక్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



కార్మికులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండాలని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యం అశోక్ అన్నారు. బుధవారం మండల భవన్ నిర్మాణ కార్మికులు మే డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం అశోక్ ముఖ్యఅతిధిగా హాజరై జెండా ఆవిష్కరించి మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలనుతో పాటు కార్మికులకు ఉచిత బస్సు పాసు ప్రమాదాలు జరిగితే కార్మికుల కుటుంబాలకు అండగా ఉండాలని కార్మికుల పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల యాదగిరి, ఎదులాపురం మొగిలి, గుండు రమేష్, మాడుగుల మహేందర్, మంగ సదానందం, మంగ రవి తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే

ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :

కేయూ మొదటి గేటు వద్ద మే డే ను సీఐటీయు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జెండా ఆవిష్కరణను తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ ఆవిష్కరించి మాట్లాడుతూ మే డే ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యం

### -సన్నాహక సమావేశంలో

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట, మే 1, ప్రభాతవార్త



దేశానికి ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ అధ్యక్షతన బుదవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ప్రజలు విసిగి పోయారన్నారు. రెండు పర్యాయాలు ఉన్నా ప్రధాని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం అయ్యారన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన పాధయాత్రకు ప్రజలు బ్రహ్మారథం పట్టారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం నుండి ఎంపిగా పోటి చేస్తున్న మలరామ్‌నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంట్‌కు పంపాలన్నారు. అంతేగాక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ పథకాలన్ని అమలు చేసి తీరుతామన్నారు.

-నాడు కేంద్రమంత్రిగా నర్సంపేట అభివృద్ధి....

-ఎంపి అభ్యర్థి బలరామ్‌నాయక్

నాడు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన నేను కేంద్రమంత్రిగా పనిచేసి నర్సంపేట అభివృద్దికి ఎంతో కృషి చేశానన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల రుణం ఎప్పటికి తీర్చుకోలే మన్నారు. పార్లమెంట్ స్థానంలో అధిక మెజార్టీ ఇవ్వాలన్నారు. ఈ ప్రాంతంలో సాగునీరు, తారురోడ్లు ఇందిరమ్మ ఇండ్లు ఉపాధిహామి పథకం పెన్షన్లు మరెన్నో పథకాలు పేదలకు అందించామ న్నారు. అలాంటిది నర్సంపేట ఎమ్మెల్యే దొంతి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, అనిల్‌కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్, సింగిలాల్, మోహన్‌లాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, సదయ్య, పావని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ తితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌కు తరళిన బిఆర్ఎస్ శ్రేణులు

నర్సంపేట, మే 1, ప్రభాతవార్త



మహబూబాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రోడ్డు షో కార్యక్రమానికి పట్టణంతో పాటు ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరళివెల్లారు. బుదవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ, పట్టణ నాయకులు అధిక సంఖ్యలో తరళివెళ్లారు.

**చెన్నారావుపేటలో....**

మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తరళివెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుదవారం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రోడ్ షో నిర్వహిస్తుండగా ఇందులో పాల్గొనేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు నాయకులు, అభిమానులు వాహనాలల్లో తరళివెళ్లారు. ఈ మేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఇంచార్జి బాల్నె వెంకన్న గౌడ్, యూత్ ఇంచార్జి కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో జెండా ఊపగా కార్యకర్తలు తరళివెళ్లారు. ఇందులో ఆ పార్టీ నాయకులు బుర్రి తిరుపతి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, బోడ భద్రునాయక్, తూటి శ్రీనివాస్, కందకట్ల సాంబయ్య, ఎర్ల మల్లయ్య, మూడు రమేష్, గుగులోతు రాజు, రాజేందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

మహబూబాబాద్ పట్టణంలో జరిగే మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రోడ్డుషోకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితకు మద్దతుగా మండలంలోని గిర్నిబావి నుండి బుదవారం బిఆర్ఎస్ శ్రేణులు జిల్లా పరిషత్ వైస్ చర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నాయకులు ఊరటి మైపాల్‌రెడ్డి, వంగేటి అశోక్‌కుమార్, ఒడేటి తిరుపతి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట యూత్‌ద కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మేర్గు రాంబాబు, ఎంపిటిసి మోర్తాల రాజు తదితరులు వెళ్లారు.



## ఈనెల 7వరకు టీఎస్ ఐసెట్ పొడిగింపు

ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :

2024-25 విద్యాసంవత్సరంలో ఎంబీఎ/ఎంసీఏ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించు టీఎస్ ఐసెట్-2024ప్రవేశ పరీక్షా ఏప్రిల్ 30వ తేదీతో ముగిసిన నేపథ్యంలో అభ్యర్ధుల నుంచి వచ్చిన విన్నపాల మేరకు టీఎస్ ఐసెట్ గడువును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 7వ తేదీ(మంగళవారం)కు పొడిగిస్తున్నట్లు ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి తెలిపారు. రూ.250అపరాధ రుసుముతో ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయడానికి ఈనెల 17వరకు, రూ.500లతో ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయడానికి ఈనెల 27వరకు, ఆన్‌లైన్‌లో అప్లికేషన్‌లలో మార్పులు, చేర్పులు, పొరపాట్లు సరిదిద్దుకోవడానికి ఈనెల 17నుంచి 20వ తేదీ వరకు ఉన్నట్లు, మే 28వ తేదీనుంచి హాల్‌టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ఆచార్య నరసింహాచారి తెలిపారు. ప్రవేశ పరీక్షా రెండుసెషన్‌లలో జూన్ 5వ తేదీ ఉదయం 10గంటల నుంచి 12.30గంటల మధ్య మొదటి సెషన్ ఉంటుందని, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5గంటల మధ్య రెండవ సెషన్ ఉంటుందని, అదేవిధంగా జూన్ 6వ తేదీన ఉదయం 10గంటల నుంచి 12.30గంటల మధ్య సెషన్లలో జరుగుతాయని తెలిపారు. ప్రాథమిక కీ జూన్ 15వ తేఈన, ప్రాథమిక కీ పై అభ్యంతరాలు జూన్ 16నుంచి 19మధ్య స్వీకరించబడుతాయని, ఫైనల్ కీ ఫలితాల విడుదల జూన్ 28వ తేదీన ఉంటుందని టీఎస్ ఐసెట్ కన్వీనర్ ఎస్.నరసింహాచారి ప్రకటించారు.

## తిరోగమన దిశలో మోడీ ఆర్థిక విధానాలు

### -ఆచార్య కూరపాటి వెంకటనారాయణ

ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :



గత పదేళ్ల నుంచి నరేంద్రమోడీ నాయకత్వంలో అమలుపరిచిన సామాజిక, ఆర్థిక సాంస్కృతిక విధానాలతో 90శాతం ప్రజలు అస్తవ్యస్తానికి గురైనారని రాష్ట్ర ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్యకూరపాటి వెంకట్‌నారాయణ అభిప్రాయపడ్డారు. బుధవారం కేయూ దూరవిద్యకేంద్రంలోని పూలే ప్రాంగణంలో ప్రజాసంఘాలు, ఉద్యమకారులు, ప్రజాస్వామ్యవాదులు సంయుక్తంగా రూపొందించిన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయాన్ని కాపాడు కుందాం, కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం అనే రెండుపేజీల కరపత్రం, ప్రజాసంఘాల రాష్ట్రవైస్‌చైర్మన్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ గునిగంటి శ్రీనివాస్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డా.కొట్టె భాస్కర్, డా.మందా వీరస్వామి, డా.వంగాల సుధాకర్, బిక్కునాయక్, పాల్గొన్నారు.